
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 14, జులై 2024 | 16 పేజీలు



# 140.585 కిలోల గంజాయి పట్టివేత




ఒకరి అరెస్ట్.. నలుగురు పరారీ
వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి శరత్ చంద్రపవార్

2లో...

మిర్యాలగూడ, జూలై 13 ప్రభాతవార్త: అక్రమంగా గంజాయి మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.




# ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

- జ్వరాల బారిన పడుతున్న జనం
- అప్రమత్తమైన వైద్యశాఖ అధికారులు
- గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహణ
- పారిశుద్ధ్య నివారణ చర్యలు
- దోమల నివారణ మందుల పిచికారి

ప్రభాతవార్త, సూర్యాపేట: వర్షాలు కురుస్తూ వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు ఏర్పడ్డాయి. వీధులన్ని బురదమయంగా మారాయి. రహదారులపై ఉన్న గుంటల్లో నీరు నిల్వ ఉంటుంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. బావుల్లో బోర్లలో కొత్తనీరు చేరుతుంది. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పు ఫలితంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడ్డారు. ఆరోగ్య పరీక్షలను చేయించుకుంటున్నారు. పలు గ్రామాల్లో ప్రజలు డెంగ్యూతో బాధపడుతున్నారు. మండల స్థాయిలో అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రత్యేక అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.



2లో...



# కష్టాల కడలిలో కార్యదర్శులు

- ఆర్థిక ఇబ్బందులలో గ్రామపంచాయతీలు
- నిధులు లేక సొంత డబ్బులు వెచ్చిస్తున్న వైనం
- జీపీ కార్మికులకు అందని వేతనాలు
- పాలకవర్గాలు లేవు .. ప్రత్యేక అధికారులు పట్టించుకోరు
- జిల్లాలో 844 పంచాయతీ కార్యదర్శులు

2లో..

శాలిగౌరారం, జూలై 13, ప్రభాతవార్త : కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు గ్రామపంచాయతీ కార్యదర్శులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమయానికి నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గ్రామపంచాయతీలలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులే ఐదు నెలలుగా ట్రాక్టర్ డిజీల్‌తో పాటు ఇతరాత్ర మరమ్మత్తుల కోసం సొంత డబ్బులను వెచ్చిస్తున్నారు. జీపీ కార్మికులకు కొద్ది నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పనిచేయడానికి కార్యదర్శులు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు.. గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసి ఐదు నెలలు గడిచిపోయింది.

# శ్రీ జయ రసాయన పరిశ్రమలో విషవాయువు లీక్



- తీవ్ర అస్వస్థతకు గురైన 11 మంది కార్మికులు.. ఆరుగురి పరిస్థితి విషమం
- పరిశ్రమ నిర్వాహకుల అలసత్వంతోనే వరుస ప్రమాదాలు
- పట్టించుకోని పిసిబి అధికారులు

చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త: చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ జయ రసాయన పరిశ్రమలో విష వాయువులు లీకైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదంలో సుమారు 11 మంది కార్మికులు తీవ్ర అస్వస్తతతకు గురి కాగా అందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలియవచ్చింది.

2 లో..



# కష్టాల కడలిలో కార్యదర్శులు

**మొదటి పేజీ తరువాయి..**

జీపీ కార్మికులకు కొద్ది నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పనిచేయడానికి కార్యదర్శులు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు .. గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసి ఐదు నెలలు గడిచిపోయింది. ప్రత్యేక అధికారులు ఉన్నా లేనట్లుగానే వివరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ఐదు నెలల నుంచి, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 24 నెలల నుంచి పంచాయతీలకు రావడం లేదు. దీంతో పంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామ అభివృద్ధిలో ప్రముఖ భూమిక పోషించే పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుత పరిస్థితుల్లో కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా 844 మంది కార్యదర్శులు ఉన్నారు. గతంలో గ్రామాల అభివృద్ధి పనులతో పాటు మరమ్మత్తు తదితర వ్యవహారమంతా సర్పంచ్‌లు, పాలకవర్గాలు చూసుకునేది. గత ఫిబ్రవరి 01వ తేదీన పంచాయతీ పాలకవర్గం పదవికాలం ముగియగా, ఆ వెంటనే ప్రభుత్వం ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారిని నియమించింది. ఇతర శాఖలో కీలకంగా ఉన్న గెజిటెడ్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు గ్రామాలపై ఎప్పుడో ఒకసారి గ్రామాలకు వెళ్తూ సలహాలు సూచనలకు మాత్రమే పరిమితం అవుతున్నారు.

**అంతా భుజాలపై వేసుకుని ...** పంచాయతీ పాలన భారం అంతా పంచాయతీ కార్యదర్శులపైనే పడుతుంది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమ్మత్తు పనుల నిర్వహణ బాధ్యత సిబ్బంది జీతభత్యాల పన్నుల వసూలు ఆదాయ వ్యయం, లావాదేవీలు నెలవారి చెల్లింపులు తదితర విషయాలన్ని పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తుంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మరి అప్పులు చేసి జీపీ బాధ్యత నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని కార్యదర్శులు వాపోయారు.

**నిలిచిపోయిన నిధులు ...** గ్రామపంచాయతీలకు రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు నిలిచిపోయాయి. ట్రాక్టర్‌కు అవసరమైన డీజిల్‌తో పాటు పల్లె ప్రకృతి వనాలు, పారిశుద్ధ్య నిర్వహణ సగ్రిగేషన్ షెడ్లు, చెత్త డంపింగ్ యార్డులు, స్మశాన వాటిక నిర్వహణ వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ఐదు నెలల నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 24 నెలల నుంచి పంచాయితీలకు రావడం లేదు. దీంతో గ్రాపంచాయతీల ఖాతాలో నిధుల కొరత ఏర్పడింది. జీపీ కార్మికుల జీతాలు ఇవ్వలేక ట్రాక్టర్ల నెలవారీ కిస్తీలు, కట్టలేక కార్యదర్శులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వసూలైన పన్నులు ఇతర ఆదాయం సాధారణ ఖర్చులకే సరిపోవడం లేదు. ఏదైనా మరమ్మత్తులు అత్యవసర అవసరాలకు పంచాయతీ కార్యదర్శులు తమ జేబులో నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటు పాలకవర్గాలు లేక నిధులు రాక అటు ప్రత్యేక అధికారులు పట్టించుకోక అడకత్తెరలో పోకచక్కల కార్యదర్శులు నలిగిపోతున్నారు.

**సర్వేలతో సతమతం ..** మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన పంచాయతీల పాలనలతోనే అష్టకష్టాలు పడుతున్న పంచాయతీ కార్యదర్శులపై సర్వేల భారం మోపుతున్నారు. దీంతో మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. తమ శాఖలకు సంబంధం లేని సర్వేలు అంటగడ్తుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సర్వేల నుంచి మినహాయించాలి... మత్తుల మధు, కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు**

ప్రభుత్వం నిర్వహించే పలు సర్వేల నుంచి పంచాయతీ కార్యదర్శులు మినహాయించాలి. ఇప్పటికే పంచాయతీ పాలన భారం మోయలేకపోతున్నాం. ప్రత్యేక అధికారులు సలహాలు, సూచనలకే పరిమితం అవుతున్నారు. దీంతో గ్రామాల్లో అత్యవసర పనుల కోసం సొంత డబ్బులు ఖర్చు పెడుతున్నాం. పంచాయతీ పాలవర్గాల పదవీకాలం ముగిసినప్పటి నుంచి మా పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది. పంచాయతీరాజ్ పనులే కాకుండా ఇతర శాకలకు సంబంధించిన పనులను సైతం మాతో చేయించడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మాపై పని భారం తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

**మొదటి పేజీ తరువాయి..**

పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రత్యేక అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రధానంగా వర్షాలు కురుస్తుండడంతో జ్వరము, దగ్గు, జలుబు, వాంతులు, విరోచనాలతో పలు గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాస్థాయిలో కలెక్టర్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో వైద్యశాఖ అధికారులు మండల, గ్రామ స్థాయిలో వైద్య సిబ్బందిని అలర్ట్ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలను నిర్వహించి మందులను అందజేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో దోమల నివారణకు మందును పిచికారి చేస్తున్నారు. మురుకలువల్లో, రహదారులపై గుంటల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. మురుగు కాలువల్లో దుర్గంధం వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. దోమల మందు పిచికారి చేస్తూదోమల నివారణకు చర్యలు చేపట్టారు. దోమ కాటుతో ప్రజలు జ్వరాల బారిన పడుతుండడంతో అధికారులు స్పందించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అధికారులు, వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 73 మండలాలు ఉండగా 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ పంచాయతీలలో సిబ్బంది కొరత కూడా ఇబ్బందిగా మారింది. జనాభాకు అనుగుణంగా గ్రామ పంచాయతీల్లో వర్కర్లు లేరు. పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ.8500 మాత్రమే వేతనము చెల్లిస్తున్నారు. వేతనాలు నెలవారీగా చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఐదారు మాసాలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. ముగ్గురు గ్రామపంచాయతీ కార్మికులు చేయాల్సిన పని ఒక కార్మికుడు మాత్రమే చేయాలంటే భారమవుతుంది. దీంతో పనులు పూర్తి చేయడంతో జాప్యం జరుగుతుంది. రోజురోజుకు గ్రామాల్లో పనులు అధికమవుతున్నాయి. దీంతో పారిశుద్ధ్య కార్మికులు పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపటం లేదు. ఉన్న పనులతోనే ఉక్కిరిబిక్కిరి అవుతున్న కార్మికులకు ప్రభుత్వ పాఠశాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టే బాధ్యత అప్పగించడంతో మరింత భారం అయింది. పాఠశాలల్లో స్కావెంజర్లను తొలగించారు. మూడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుల పాఠశాలల్లో పారిశుధ్య పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం, మురుగు కాలువలు శుభ్రం చేయటము తదితర పనులు చేపట్టాలంటే కార్మికులకు భారంగా మారింది. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో 80 శాతం మేరకు అంతర్గత సిసి రోడ్లను నిర్మించినప్పటికీ వర్షాలు కురిసినప్పుడు నీరు నిల్వ ఉంటుంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోడ్లపైనే నీరు చేరుతుంది. రోజుల తరబడి నిల్వ ఉండడంతో దోమల చేరి ప్రనజలు రోగాల బారిన పడుతున్నారు. సూర్యాపేట జిల్లాలోని మునగాల మండలం తాడ్వాయి, నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామాల్లో పలువురు జ్వరాల బారిన పడి చికిత్స చేయించుకుంటున్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కూలర్లు, తొట్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, వాడిపడేసిన వాటర్ బాటిళ్లు నీరు ఉంటే దోమలు పెరిగే అవకాశం ఉంటుంది. దోమల నివారణకు డ్రై డే కార్యక్రమాలను నిర్వహించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. నీరు నిల్వ ఉన్న వాటిని పారబోసి పాత్రలను పొడి గుడ్డతో తుడిచి తిరిగి నీటిని పట్టుకోవాలని, వారంలో కచ్చితంగా ఒకసారి చేయడంతో దోమల గుడ్లు నాశనమై దోమలు పుట్టకుండా ఉంటాయని వైద్యాధికారులు సూచిస్తున్నారు. సాయంత్రం వేళల్లో ఇంటి కిటికీలు మూసుకొని శరీరానంతటిని కప్పే విధంగా దస్తులు ధరించాలని పేర్కొంటున్నారు. బహిరంగ ప్రదేశాల్లో తిరగాలంటే ఓడోమాస్ లాంటి కూత నమూనాలు వాడితే మంచిదన్నారు. డెంగ్యూ జ్వరం నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని పారిశుధ్య మెరుపుకు చర్యలు తీసుకుంటున్నారు. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఒకవైపు అధికారులు మరోవైపు వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి నియంత్రణ చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నారు.


# సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ అర్బన్, జులై 13, ప్రభాతవార్త :** నల్గొండ పట్టణంలోని గొల్లగూడెం నుండి పెద్దబండ, మిర్యాలగూడ రోడ్డు నందు టియుఎఫ్ఐడిసి నిధుల నుండి మజూరైన సెంట్రల్ లైటింగ్‌ను మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టనాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మాల మోహన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సయ్యద్ ముసబ్ అహ్మాద్, కౌన్సిలర్లు గూగుల్ శ్రీనివాస్, పప్పు సాయిశ్రీ బోగారి ఆనంద్ కుమార్, పున్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీజయ రసాయన పరిశ్రమలో విష వాయువుల లీక్

**మొదటి పేజీ తరువాయి..**






ఈ ప్రమాదంలో సుమారు 11 మంది కార్మికులు తీవ్ర అస వ్యస్తతతకు గురి కాగా అందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలియవచ్చింది. సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కె.గిరిబాబు(30), సూర్యాపేట జిల్లాకు చెందిన నెలపట్ల రాంబాబు(33), నెల్లూరు జిల్లాకు చెందిన మల్లేల నాగరాజు(23), జార ఖండ్‌కు చెందిన వె ్రనిల లీల్(25), తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జె.చిన్నబాబు(21), ఖమ్మంకు చెందిన ఎల్లమల్ల శ్రీనివాసరావు(41)లు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలియవచ్చింది. తీవ్రంగా గాయపడిన గిరిబాబును మెరుగైన వైద్యం కోసం యశోదా ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా పరిశ్రమలో కార్మకుల కనీస సేఫ్టీ పరికరాలను సైతం ఉపయోగించకపోవడంతోనే తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నా బయటికి రాకుండా పరిశ్రమ యాజమాన్యం గోప్యతను పాటిస్తూ కార్మకులను మోసం చేస్తుందని ఆరోపణలు లేకపోలేదు. కాగా పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై గాయపడిన నెలపట్ల రాంబాబు భార్య గౌతమి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ వి.అశోక్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

# 140.585కిలోల గంజాయి పట్టివేత

**మొదటి పేజీ తరువాయి..**

శనివారం స్థానిక ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గంజాయి నియంత్రణలో భాగంగా డిఎస్‌పి రాజశేఖర్‌రాజు పర్యవేక్షణలో నిఘా వేసిన పోలీసులు ఈనెల 12న మిర్యాలగూడ పట్టణంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పట్టణ శివారులో అనుమానస్పదంగా కనిపించిన రెండు కార్లను తనిఖీ చేయగా రూ.35లక్షల విలువైన 140.585 గంజాయి పట్టుబడిందని తెలిపారు. కాగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం లాల్‌సింగ్‌తండాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి భూక్యా రాము పట్టుబడగా మిగిలిన నలుగురు పోలీసులను చూసి పరారైనట్లు చెప్పారు. పట్టుబడిన వ్యక్తిని విచారించగా గంజాయి రవాణా గుట్టు వెలుగులోకి వచ్చిందన్నారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం బంజారహిల్స్ కాలనీచెందిన నూనావత్ జగన్, ఇదే మండల పరిధిలోని జల్మాల్‌కుంటతండా నూనావత్ మంచ్యానాయక్‌లు గంజాయి రవాణాలో సూత్రదారులుగా ఉంటూ లాల్ సింగ్‌తండా వాసి అంగోతు నాగరాజు, ఖమ్మం జిల్లా జూబ్లీపురకు చెందిన భాణోతు సాయిలతో కలిసి హైద్రాబాద్, మద్దిమడుగు ప్రాంతాల్లో గంజాయిని కార్లలో నింపుకొని అక్రమ రవాణ చేస్తున్నట్లు విచారణలో గుర్తించినట్లు చెప్పారు. గతంలో రాముతో పాటు ఇతర నిందితులపై గంజాయి రవాణా కేసులు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం పట్టుబడిన రామును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. మిగిలిన నలుగురిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లుతెలిపారు. నిందితుని నుండి 140 కిలోల 585 గ్రాముల గంజాయి, మహేంద్ర బొలెరో, మహేంద్ర మేరాజో వాహనంస్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గంజాయి రవాణాపై తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, వన్‌టౌన్, హాలియా సిఐలు సుధాకర్, జనార్ధన్, ఎస్ఐలు శ్రీనునాయక్, సతీష్, రవికుమార్, రైటర్ తమిజుద్దీన్, కానిస్టేబుళ్లు కొమ్ము రవి, ఎస్.వెంకటేశ్వర్లులున్నారు.




# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం హిందు సమాజ సంఘటన కోసం పని చేస్తుంది



*నాగార్జునసాగర్, జూలై 13, ప్రభాతవార్త:* రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం గత 99 సంవత్సరాలుగా ఈ దేశంలో హిందూ సమాజ సంఘటన కొరకు పని చేస్తుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నల్లగొండ జిల్లా బౌద్దిక్ ప్రముఖ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామ వికాస సంయోజక వ్యవహార్త గుర్రం ప్రభాకర్ అన్నారు. అందులో భాగంగానే ప్రతి ఆషాడ పౌర్ణమి పురస్కరించుకొని వ్యాసభగవానున్ని జన్మదినాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయ విహార్ అవరణలో శ్రీ గురుపూజ కార్యక్రమం నిర్వహించారు. సమాజ లో ప్రతి వ్యక్తిలో వ్యక్తిత్వ నిర్మాణం చేయుటం ప్రథమం అనేటువంటి భావన తోటి ఈ సమాజంలో ఉండేటువంటి చిట్ట చివరి వ్యక్తి సంక్షేమం కోసం, వారి సౌభాగ్యం కోసం ఈ దేశం యొక్క సర్వాంగీన వికాస కోసం రాష్ట్రయ స్వయంసేవక సంఘ గత 99 సంవత్సరాలుగా సమర్పణ భావాన్ని పెంపొందింప చేస్తుంది. మన, ధన పూర్వకంగా ప్రతి వ్యక్తి తనను తాను సమర్పించుకొని అవసరమైనటు వంటి అన్ని సందర్భాల్లో జాతికి ఏ విపత్తు సంభవించినప్పటికీ తక్షణమే స్పందించేటువంటి విధంగా కార్యకర్తల్లో గుణ వికాసం నింపడం కొరకు రాష్ట్ర సంఘం ఉన్నటువంటి 24 గంటల్లో ఒక గంట సమయాన్ని ఈ దేవం కోసం ఇవ్వాలనేటువంటి ఉద్దేశంతోటి ప్రతి నిత్యం సంఘ శాఖ నిర్వహించడం జరుగుతుందన్నారు. శాఖ రాష్ట్ర సంఘం ఒక ప్రత్యేకమైనటువంటి విశిష్టతను సంతరించుకుందని, రాష్ట్ర సంఘంలో ఏ విధమ పనటువంటి సభ్యత్వం ఉండదన్నారు. రాష్ట్రానికి సంఘం నిర్వహణ పూర్తిగా సంఘ స్వయం సేవకుల మీద ఖధారపడి మాత్రమే సంఘం తన కార్యక్రమాలను నిర్దేశిస్తుందని అన్నారు. ఈ దేశంలో రెండు లక్షల 25 వేల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రపంచ వ్యాప్తంగా 2001 గ్రామాల్లో సంఘ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భారతదేశంలో కూడా 73000 గ్రామాల్లో ప్రతి నిత్యం సంఘ శాఖలు నిర్వహజస్తూ భారత మాతకు జైజై గాణాలు చేస్తూ స్వయం సేవకులు ఈ దేశ వికాసం కోసం ఈ దేశంలో సంఘటన ద్వారా చారిత్రక నేపథ్యాన్ని, చారిత్రక వైభవాన్ని పునరుద్ధరణ చేసి ప్రపంచంలో భారతదేశాన్ని గురు స్థానంలో నిలబెట్టడం కొరకు రాష్ట్రీయ సంఘం నిరంతరం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం కొనకంచి శ్రీనివాస్, తిరుమలగిరి సాగర్, నాగార్జునసాగర్ ప్రముఖులు నారాయణరెడ్డి, కేవీ వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకటేశ్వర్లు, ఎర్రబోయిన రాజు, మిట్టపల్లి శ్రీనివాస్, దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎర్రబోయిన రాజు, నాగరాజు, టీచర్ రవి, నరసింహమూర్తి, పట్టాభి, నరేష్ తదితరులు ఈ గురుపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కెవీ ఆధ్వర్యంలో కెసీఆర్, గాదరి కిషోర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**-100మంది కార్మికులకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్ లభించడం పట్ల హర్షం**



*తుంగతుర్తి, జూలై 13 ప్రభాతవార్త:* తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాజీ ఎమ్మెల్యే శ్రీ డా.గాదరి కిషోర్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గాదరి కిషోర్ కుమార్ ఆర్థిక సహకారంతో మరో 100మంది కార్మికులకు లేబర్ ఇనూ న్స రెన్స్ కార్డుల పంపిణీ, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ ఇంచార్జి గాడిచర్ల సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమ ప్రదాత, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నియోజకవర్గ కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అసంఘటితం ఉన్న కార్మికులను సంఘటితం చేసిన ఘనత ఆయనదే. నిర్మాణ రంగం నమ్ముకున్న వందలాది కార్మికులకు తన సొంత ఖర్చులతో లేబర్ ఇన్సూరెన్స్ కార్డ్సు అందజేయడం జరిగింది. అందులో భాగంగానే వారు అందించిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల ప్రతిఫలం నేడు లబ్ధిదారులకు 9లక్షల ఆర్థిక సహాయం అందింది. నాడు కిశోరన్న సంక్షేమానికి వేసిన బాట నేడు లబ్ధిదారులకు 9లక్షల ఆర్థిక సహాయం అందింది. నాడు కిశోరన్న సంక్షేమానికి వేసిన బాట నేడు లబ్ధిదారులకు బాసట అదే విధంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన నలుగురు డ్రైవర్స్ కుటుంబాలకు అతి త్వరలో ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున 20లక్షలు అందజేస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన మరో ముగ్గురు నిర్మాణ రంగ కార్మికులకు 18.9 లక్షల రూపాయలు అతి త్వరలో అందజేస్తామని అన్నారు. కార్మికులందరికి ఎల్లవేళలా కిషోర్ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న లేబర్ ఇన్సూరన్స్ కార్డ్సు కిశోరన్న ఆర్థిక సహకారంతో కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు కూరపాటి సోమేష్, గుగులోతు ఈరు నాయక్, గుగులోతు రవి, రాజేష్, వెంకన్న, కొండగడుపుల జయమ్మ, ముత్తయ్య, రమణమ్మ, సుజాత, అభినవ్, రామచంద్రు కార్మికులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దూదిపాల



*కొండమల్లేపల్లి, జూలై 13 ప్రభాతవార్త:* దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి సంబంధించిన మన కార్యాలయం మనందరి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ రాజు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉన్నదని, వారు రాజకీయాలలో రాణిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచే విధంగా తమ ఆలోచనలు కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా స్వార్థంతో కూడిన రాజకీయ వ్యవస్థను, సమాజాన్ని భ్రష్ట పట్టి పీడిస్తున్న ఆహంకార రాజకీయాలను పారద్రోలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జగన్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుగుల లింగయ్య, మాద్గుల యాదగిరి, చందూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ మంగ్యానాయక్, తుకారాం నాయక్, వశిరాం నాయక్, రమేష్ బాబు, మహేందర్, కృష్ణ, ఖదీర్, సేవా నాయక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### గుండెపోటుతో సామాజిక కార్యకర్త మృతి

*మునగాల,జూలై13,ప్రభాతవార్త :*



గుండెపోటుతో సామాజిక కార్యకర్త మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి తాడ్వాయిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని తడువాయికి చెందిన రాగిశెట్టి శ్రీను 45 గుండెపోటు గురై శుక్రవారం రాత్రి అకాల మరణం చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు గ్రామంలో పలువురుతో కలివిడిగా ఉంటూ స్థానిక సమస్యల పట్ల పోరాటంతో పాటు గ్రామానికి చెందిన పలువురి సమస్యలు తీర్చేందుకు ఎంతగానో కృషి చేసేవారన్నారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి కుమార్తె ఉన్నారు.

### మహిళపై దాడి చేసిన కేసులో నలుగురిపై కేసు నమోదు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 13 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలో సర్వే నెం. 409లో కడీలను తొలగిస్తుని మధ్యలో వెళ్లిన బచ్చనగోని పద్మపై గొడ్డలితో దాడి చేసిన బూడిద చెన్నకేశవను శిక్షించాలని కోరుతూ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన పద్మను చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు.

### గుండెపోటుతో మాజీ ఎంపీపీ మృతి

*గుండాల ప్రభాతవార్త:*



తాజా మాజీ గుండాల ఎంపీపీ తాండ్ర అమరావతి(27) గుండెపోటుతో మృతి చెందారు. శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఆమె బాత్ రూంకు వెళ్లగా గుండెపోటుతో అక్కడే కుప్పకూలిపోయారు. ఎంతకూ బయటకు రాకపోవడంతో భర్త శోభన్ వెళ్లి తలుపు తీసి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. భర్త వెంటనే ఆమెను చికిత్స కోసం హుటాహుటిన జనగాం ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారు. స్వగ్రామం మరిపడిగ కాగా గుండాల మండల కేంద్రంలోనే నివాసం ఉంటున్నారు. 2019లో పెళ్లైన కొత్తలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె బీఆర్ఎస్ నుంచి మరిపడిగ ఎంపీటీసీగా పోటీ చేసి గెలిచి ఎంపీపీ అయ్యారు. ఇటీవలే పదవీకాలం ముగిసింది. చిన్న వయస్సులోనే గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

### బస్సు మోపెడ్ ఢీ, వ్యక్తికి గాయాలు



*వలిగొండ ప్రభాతవార్త:* ఆర్టీసీ బస్సు మోపెడ్(టీవీఎస్) ఢీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మండలంలోని టెకులసోమారం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు మండలంలోని వర్కట్‌పల్లి గ్రామానికి చెందిన బంగారు బిక్షపతి బంధువుల దశదిన కర్మ కార్యక్రమానికి టెకులసోమారం గ్రామానికి రాగా భువనగిరి – వలిగొండ రోడ్డు దాటుతుండగా భువనగిరి నుండి నల్లగొండకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొనగా తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో సిబ్బంది భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

# దుర్గాపురం బైపాస్ నుండి బండపాలెం బ్రిడ్జి వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి

**కోదాడ,జూలై13,ప్రభాతవార్త :** కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర, బండపాలెం, అల్వాలపురం, అశోక్ నగర్, దుర్గాపురం గ్రామాల పరిధిలోని రైతులు కోదాడ ఖమ్మం మధ్య నిర్మిస్తున్న బైపాస్ రహదారికి దుర్గాపురం నుండి బండపాలెం బ్రిడ్జి వరకు సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని శుక్రవారం సాయంత్రం హైదరాబాదులో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎంపీ రఘునందన్ రావులను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. దుర్గాపురం బైపాస్ నుండి ఖమ్మం రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు తమ పొలాలలో నుండి వెళ్లినది, అదే రైతులకు ఈరోజు సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వారు పరిశీలిస్తామని చెబుతున్నారు తప్ప ఫలితం శూన్యం అని అన్నారు. సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన రైతులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నదని అన్నారు. జాతీయ రహదారి నెం.365ఏ తమ్మర, బండపాలెం, అల్వాలపురం గ్రామాల నుంచి వెళ్తున్నది. మా గ్రామాల వద్ద జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డు నిర్మాణము చేయకపోవడం వలన తమ వ్యవసాయ భూములకు రాకపోకలు సాగించాలంటే కష్టముగా ఉన్నది. తమ గ్రామాల వద్ద సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే ఇళ్ళ నుంచి వ్యవసాయ భూముల వద్దకు రాకపోకలు సాగించేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది. సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన మేము 5



నుంచి 6 కిలోమీటర్లు తిరిగిరావాల్సి వస్తుంది. కావున కేంద్ర మంత్రులు మా యొక్క వినతిని పరిశీలించి మాకు సర్వీస్ రోడ్డు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోతురాజు హరికృష్ణ, గొట్టేముక్కుల కోటి నారాయణ, వేముల దాసు, అలవాల నాగేశ్వరరావు, పోతురాజు కోటయ్య, పసుపులేటి గోవిందు, కంబాల అప్పారావు, సన్నె రామకృష్ణ, బీజేపీ కోదాడ నియోజకవర్గం కన్వీనర్ కనగాల నారాయణ, నూనె సులోచన, ఎం.వెంకటేష్ బాబు, తదితర రైతులు పాల్గొన్నారు.

కోదాడ

వార్త



## సెలవు దినాలలో ప్రైవేటు పాఠశాలలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలి

**కోదాడ,జూలై13,ప్రభాతవార్త :** ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి సెలవు దినాలు రెండవ శనివారం, పండుగ దినాల్లో పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై మండల జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాటలో విద్యార్థుల నమోదు కోసం తల్లిదండ్రుల ఇండ్లకు వెళ్లినప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు సెలవలు ఎక్కువగా ఉంటాయని అడుగుతున్నారని, నిబంధనలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఒకటే ఉన్నా జిల్లా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోకపోవడం మూలంగా ఈ దుస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గిపోవడానికి ఇది కూడా ఒక కారణమేనన్నారు. ఇకనైనా మండల జిల్లా విద్యాశాఖ అధికారులు సెలవు దినాల్లో ప్రైవేట్ పాఠశాలలను నడపకుండా చూడాలని ఆయన కోరారు. కొన్ని పాఠశాలలు మొహరం బక్రీద్ వంటి పండుగల్లో సహితం పాఠశాలలు నిర్వహిస్తున్నాయని అధికారులు అప్రమత్తమై ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలలను నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**నడిగూడెం,జూలై13,ప్రభాతవార్త :**



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో శనివారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిభిరం నిర్వహించారు. గ్రామంలో సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పలువురు జ్వరాల భారిన పడడంతో ఉచిత వైద్యశిభిరం చేపట్టి మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.లక్ష్మీప్రసన్న పలు సూచనలు ఇచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు కుట్టకుండా చూసుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఇండ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలన్నారు. వాతావరణంలో మార్పులతో దోమ, ఈగలకు సంబంధించి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమల నివారణకు ప్రతి రోజు డ్రైడే కార్యక్రమం చేపట్టాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు ఓడోమాస్‌లాంటి పూత నమూనాలు వాడితే మంచిదన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. జ్వర పీడితులకు రక్తపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్‌టెక్నిషియన్ మహేష్, వైద్యసిబ్బంది కళావతి, విజయ్ కుమార్, మంజుల, కృష్ణమూర్తి, మంగ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## నీరు నిల్వ వలనే వ్యాధులు వ్యాపిస్తున్నాయి: డాక్టర్

**మునగాల,జూలై13,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో వర్షపు నీళ్లు నిలవ వలనే సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని డాక్టర్ శ్రీశైలం అన్నారు. గ్రామంలో గత వారం రోజులుగా రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి రక్తనమునలు సేకరించి వైద్య సేవలు అందిస్తున్న గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున శనివారం స్థానిక జడ్పీ పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వ హించారు. ఈ వైద్య శిబిరం ఆదివారం కోన సాగుతుందన్నారు. గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్లు వైష్ణవి, వినయ్ కుమార్, పీహెచ్ ఎన్ శారద, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, లింగయ్య, ఏఎన్ఎంలు సంగేపు సుచరిత, నాగమణి, ఆశా వర్కర్లు, మయూరి, కళావతి పాల్గొన్నారు.



## డాక్టరేట్ డిగ్రీ అందుకున్న నాగరాజు

**మునగాల,జూలై13,ప్రభాతవార్త :**



హైదారబాద్‌లో ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్, ఆలూరి కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవంలో బర్కత్ గూడెంకి చెందిన బండారు నాగరాజుకు సామాజిక కార్యక్రమాల విభాగంలో శుక్రవారం డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేశారు. హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో ఎలివేట్స్ కల్చరల్ ఎలైట్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ప్రొఫెసర్ డాక్టర్ పీవీపీ అంజనీ కుమారి, ప్రొఫెసర్ డాక్టర్ చింతకుంట రామ్ మాణిక్ రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అనంతరం డాక్టర్ బండారు నాగరాజు మాట్లాడుతూ.. ఈ అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని, భవిష్యత్‌లో ఇంకా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరిస్తూ పేద ప్రజల సంక్షేమానికి ఎప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## బీఎస్పీ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి నియామకం



**కోదాడ,జూలై13,ప్రభాతవార్త :** బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్‌గా సాలే రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం పట్టణంలో జరిగిన బీఎస్‌పీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి స్టాలిన్ అంబేద్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు అందరి అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్షులు పగిడిమర్రి బాబురావు ఆదేశాలతో సాలే రామరావును కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.. ఈ సమావేశంలో చింతల రమేష్, కాంపాటి వీరస్వామి, షేక్ హుస్సేన్, శ్రీనివాస చారి, అంజిరెడ్డి, దుర్గారెడ్డి, వేముల నాగేశ్వరరావు, నాగ, సక్రు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ మందు పిచికారి

**నడిగూడెం,జూలై13,ప్రభాతవార్త :** మండలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారి చేస్తున్నారు. శనివారం పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకాధికారులు దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు. నడిగూడెంలో పలు వీధుల్లో దోమల నివారణ మందు స్ప్రే చేశారు. మురుగు కాలువలను శుభ్రం చేస్తున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు. తెల్లబెల్లి గ్రామంలో పలువురు జ్వరాల భారిన పడడంతో అధికారులు, ప్రత్యేకాధికారులు అలెర్ట్ అయ్యారు. ప్రజలకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. వైద్యసిబ్బంది గ్రామాల్లో వైద్యశిభిరాలను నిర్వహించి జ్వరాల, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టారు. దోమలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యశాఖ అధికారులు వివరించారు.

# మైనార్టీల సంక్షేమమే ధ్యేయం

*జనగామ టౌన్, జూలై 13 ప్రభాతవార్త :*

ముస్లింల అభివృద్ధికి వారి సంక్షేమానికి కృషిచేస్తానని ఎమ్మెల్సీ అమీర్ ఆలీఖాన్ అన్నారు. జనగామజిల్లా మైనార్టీ కన్వెన్షన్ సమావేశం జనగామ పట్టణంలో శనివారం విజయ ఫంక్షన్‌హాల్‌లో అడ్వకేట్, ముస్లిం డెవలప్‌మెంట్ కమిటీ ప్రెసిడెంట్ జమాల్‌షరీఫ్ ఆధ్వర్యంలో ఉల్మా కౌన్సిల్‌జనగామ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హఫీజ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ అమీర్ ఆలీఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి, వారి సంక్షేమానికి కృషిచేస్తానని, తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల కోసం సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. తన సియాసత్ పత్రిక ద్వారా ఎంతోమంది విద్యార్థులకు ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతు ఒదన్నారు. జనగామజిల్లాపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ముస్లిం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని, ముస్లింలు, మాల, మాదిగ, బంజారాలు కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం కన్వెన్షన్ ప్రతినిధులు, ఇతర మైనార్టీ శాఖలు పాల్గొని అమీర్ అలీఖాన్‌ను ఘనంగా సన్మానించారు.

## పెంబర్తిలోని ఎంజెపీ హాస్టల్ విషయమై అధికారుల విచారణ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే హాస్టల్‌లో టీచర్లు, సీనియర్ విద్యార్తులు వేధింపులు భరించలేక అర్ధరాత్రి హాస్టల్ గోడ దూకి పారిపోయి జనగామ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే హాస్టల్‌ముందు ఆందోళనకు దిగిన సంఘటనపట్ల శనివారం అధికారులు విచారణ చేపట్టారు. ఎంజెపీటీబీసీడబ్ల్యుఆర్ఎస్ జనగామ(బి) 8,9వ తరగతుల విద్యార్థులను పెంబర్తిలో గల బచ్చన్నపేట బాలుర పాఠశాలలోకి మార్చడం జరిగిందని, కొంతమంది విద్యార్థులు పెంబర్తిలోగల ఎంజెపీ పాఠశాల వాతావరణ పరిస్థితులకు ఇమడలేక ఇక్కడ సీనియర్ విద్యార్థులు, పాఠశాల సిబ్బందిపై ఆరోపణలు చేస్తూ ధర్మకంచ జనగామలో గల పాఠశాలకు వెళ్లి వారి తల్లిదండ్రులతో ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సంఘటనపట్ల జాయింట్ సెక్రటరీ డి.తిరుపతి, ప్రాంతీయ సమన్వయ అధికారి, జిల్లా సమన్వయ అధికారులు మనోహర్‌రెడ్డి, అనిత విచారణ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను విచారించగా పాఠశాల ఊరికి దూరంగా ఉండడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారని, ఇక్కడ ఉండలేక గోడదూకి ఎంజెపీ జనగామ పాఠశాలకు వెళ్లిపోయారన్నారు. ఎంజెపీ బచ్చన్నపేట పాఠశాలలో ఎటువంటి ర్యాగింగ్ జరగలేదని, పాఠశాల సిబ్బంది మీద చేసిన ఆరోపణల దృష్ట్యా విచారణ జరిపి సంబంధిత టీచర్‌ను, పాఠశాల సిబ్బంది నుంచి తొలగించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన అసౌకర్యాలను వారం రోజులలో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో సంతృప్తి చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాలలో కొనసాగించడానికి అంగీకరించినట్లు విచారణ అధికారులు తెలిపారు.

## సైబర్‌నేరాలపై విద్యార్థులకు అవగాహన

*పాలకుర్తి, జూలై 13 ప్రభాతవార్త :*

పాలకుర్తిమండలం గూడూరు గ్రామంలో వరంగల్ పోలీస్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు కమ్యునిటి పోలీసింగ్‌లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల గూడూరు గ్రామ విద్యార్థులకు సైబర్‌క్రైమ్, మత్తుపదార్థాల విషయంలో సరైన అవగాహన కల్పిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాల్సిందిగా తెలియచేశారు. అదేవిధంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో పండ్లు, పూలమొక్కలు నాటడం జరిగింది. పాలకుర్తి ఎస్ఐ ఎం.లింగారెడ్డి, సిబ్బంది జి.సోమిరెడ్డి, వి.రాజ్‌కుమార్, బి.భాస్కర్ పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి వార కళ్యాణం

*చిల్పూరు, జూలై 13 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని కన్నులార తిలకించి దర్శనం చేసుకున్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హన్మకొండకు చెందిన వాస్తవ్యులు కస్తూరి సంతోష్–సస్య, విద్యాసాగర్‌రావు–సహజ విజయపాల్ అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై ఆగడాలు ఆగాలి

### -సీఐ వేదింపులతోనే ఎస్ఐ ఆత్మహత్య

*నల్లబెల్లి, జులై 13, ప్రభాతవార్త*



పై అధికారుల, తోటి కానిస్టేబుల్ సిబ్బంది ఇబ్బందులు పెట్టడంతోనే ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ మృతిచెందారని ప్రభుత్వాలు స్పందించి దళితులపై ఆగడాలను ఆగేందుకు కఠిన చర్యలు చేపట్టాలని అంబేద్కర్ యూత్ కార్మిక సంఘం నాయకులు జమ్మల నాగరాజు, రాష్ట్ర ప్లంబర్ నాయకులు నాగరాజులు అన్నారు. శనివారం వారి కుటుంబ సభ్యులను నారక్కపేట గ్రామంలో పరామర్శించి నివాళ్లర్పించారు. 75 సంవత్సరాలు గత బ్రిటిష్ ప్రభుత్వం నుంచి అంబేద్కర్ నుంచి అవమానాలు భరిస్తూ అనగారిన కులవివక్షతను నిర్మూలించాలని, ఎన్నో పుస్తకాలు, గ్రంధాలు రాజ్యాంగ చట్టాలు రాసినా కూడా దళితులపై దౌర్జన్యాలు ఆగడాలు, అనిచివేతలు, ఆత్యచారాలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి రాజ్యాంగ సవరణ చట్టాలు ఉన్నాకూడా వేధింపులు ఆగడం లేదు. దీన్ని నిర్మూలించడానికి కులమే కారణమన్నారు. 75 సంవత్సరాలై స్వాతంత్ర్యం వచ్చినా ఇలాంటి వివక్షత వైదొలగలేదన్నారు. ఇలాంటి ఆగడాలు పునరావృతం కాకుండా చట్టపరమైన న్యాయం చేకూరాలని ప్రభుత్వాన్ని కోరారు.

**-కమిటీ ఎన్నిక....**

అంబేద్కర్ యూత్ కమిటి అధ్యక్షులుగా మల్యాల కిరణ్, ఉపాధ్యక్షులు మల్యాల సునీల్, సభ్యులుగా ఈర్ల రంజిత్, కాదశి క్రాంతి, మంతెపూరి గణేష్, మంతెపూరి వేణు, మల్యాల సాయికుమార్, నరిగొమ్ముల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

*జనగామ కలెక్టరేట్, జూలై 13 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకలెక్టరేట్‌లో ఈనెల 15న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హన్మకొండలో రైతుభరోసా పథకంపై జరిగే సమీక్షా సమావేశంలో హాజరుకానున్నట్లు, అదేవిధంగా సాధారణ బదిలీల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాకు చెందిన ప్రజలు గమనించాలని తెలియచేశారు.

## మూడో మహాసభల కరపత్రం ఆవిష్కరణ

*పాలకుర్తి, జూలై 13 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో మూఢనమ్మకాల నిర్మూలన కోసం శాస్త్రీయ సమాజ నిర్మాణంకోసం గడిచిన ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా శాస్త్రీయ ధృక్పథంతో పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర భారత నాస్తిక సమాజం మూడో మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. వీరనారి చారలి ఐలమ్మ విగ్రహం వద్ద ప్రజావైద్యులు డాక్టర్ జి.వై.సోమయ్య బానస రాష్ట్రనాయకులు గుమ్మడిరాజుల సాంబయ్యతో కలిసి భానాస తెలంగాణ రాష్ట్రం మూడో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ జీవై.సోమయ్య మాట్లాడుతూ ప్రజలందరూ మూఢనమ్మకాలను వీడాలని, మూడత్వంలో మునిగి దొంగబాబాల చేతిలో మోసపోవద్దని తెలిపారు. ఈ నాస్తిక మహాసభలు పీఆర్‌రెడ్డి భవన్ హన్మకొండ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా వడ్డేపల్లి రోడ్డులో డాక్టర్ జయగోపాల్ ప్రాంగణంలో ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని కుల మతాంతర మూఢనమ్మకాలను పోగొట్టుకోవాలనుకునే వారు ఈ సభకు ఎక్కువ మొత్తంలో వచ్చిన విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పసులాది ప్రశాంత్, బీరెల్లిరవి వర్మ, కాకర్ల కృష్ణకుమార్, పసులాది యాకయ్య, చిట్యాల కిండయ్య, శంకర్, ఎల్లయ్య, సోమయ్య, రాజు, సోమచందర్, బొట్టు శ్రీధర్ పాల్గొన్నారు.

## లింగాలఘణపురం మండలంలో పర్యటించిన గుడివంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, జూలై 13 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలంలో కాంగ్రెస్ నేత, మాజీ జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి శనివారం పర్యటించారు. ఈసందర్భంగా విద్యుత్‌షాక్‌కు గురై మరణించిన కుక్కల మల్లేశ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. అనంతరం వడిచర్ల గ్రామంలో మరణించిన కూటిగంటి యాదగిరి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. లింగాలఘణఫురం మండలకేంద్రంలో కారంపూడి చంద్రయ్య తల్లి ఇటీవలె మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, కాంగ్రెస్‌నాయకులు బొల్లంపల్లి నాగేందర్, మాజీ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్, కడారి కృష్ణ, దూసరి గణపతి, గ్రామశాఖ అధ్యక్షులు వంచ ఉపేందర్‌రెడ్డి, రాజరవిందర్‌రెడ్డి, కోతిరాములు, బత్తిని అశోక్, నీలం మోహన్, కాటం కుమారస్వామి, దూసరి సోమనర్సయ్య, ఋషిగంపల ఆంజనేయులు, చిటుకుల వెంకటేశ్, నర్సింగ రమేష్, గండి దశరథ, బెల్లంకొండ ప్రణయ్, రాజ్, సుకేష్ పాల్గొన్నారు.

# బెల్టు షాపుల నిర్వాహకులపై కాంగ్రెస్ కన్నెర్ర



**మర్రిగూడ,13జూలై,ప్రభాతవార్త:** గ్రామాల్లో పరోక్షంగా సరఫరా చేసేందుకు బెల్ట్ అవతారమెత్తిన మర్రిగూడ వైన్ షాపులపై ఎక్సైజ్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు బెల్ట్ నిర్వాహకులపై చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,సీనియర్ నాయకులు మాజి ఎంపిటిసి వెంకటపేట బాలయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమం పలువురిని ఆకర్షింపజేసింది. ఈ సందర్భంగా మహిళలు,పురుషులు , యువకులు, మందుబాబుల కుటుంబాలు మేము సైతం అంటూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజి ఎంపిటిసి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటంపేట బాలయ్య మాట్లాడుతూ సిండికేట్ వ్యాపారం చేస్తూన్నఈ మూడు వైన్ షాపులు నిర్వహించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులను కోరారు.చర్యలు తీసుకోవడం వల్ల మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చేపట్టిన బెల్టు షాపుల తొలగింపు చర్యల్లో భాగంగా లక్ష్యం నెరవేరుతుందని,యువత అనారోగ్యం పాలవకుండా ,కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవకుండా ఉంటారని ఆయన అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేయకుండా తక్షణం సిండికేట్ వ్యాపారస్తులు గ్రామాల్లో బెల్టు షాపులను ప్రోత్సహించరాదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## దగాపడ్డ తెలంగాణ ఉధ్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయండి

...తెలంగాణ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు



**మునుగోడు,13జులై,ప్రభాతవార్త:** తెలంగాణ కళా వేదిక జిల్లా కమిటి ఆధ్వర్యంలో నేడు ఉదయం 10గంటలకు మునుగోడు మండలంలో నిర్వహించే దగాపడ్డ తెలంగాణ ఉధ్యమ నిరుద్యోగ కళాకారుల ముఖ్య సమావేశం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఉధ్యమంలో కీలకంగా పని చేసిన నిరుద్యోగలు హాజరై విజయవంతం చేయాలని జిల్లా కళా వేదిక అధ్యక్షులు పందిరి సైదులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కజ్జెకట్టి బుజాన గొంగడి కట్టి ,డప్పుతో పల్లెపల్లెలో ఆట పాట కార్యక్రమాలతో ప్రజలను ఉధ్యమం వైపు మళ్లించి రాష్ట్ర సాధనలో భాగమైన ఉధ్యమకారులకు ఉద్యోగాలు ఇవ్వకుండా గత ప్రభుత్వంలోని సంస్కృతి సారధి చైర్మన్ రసమయి బాలకిషన్ అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చి మోసం చేశాడని,ఈ తెలంగాణ కళా వేదిక ద్వారా దగా పడ్డ కళాకారుల గోసను కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్,వనం లింగయ్య, కోడి రాములు,రడం నర్సింగ్ రావు,మల్గ యాదయ్య,జిడిమెట్ల రవీందర్,శివరాత్రి రాములు, గంట నగేష్,మెడి సైదులు,తదితరులు పాల్గొన్నారు.




## పీర్లకొట్టం స్థలానికి లక్ష రూపాయల విరాళం

...మేకల ప్రమోద్‌రెడ్డి



**మునుగోడు,13జులై,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో పీర్ల కొట్టం ముందు గ్రామస్తుల సౌకర్యార్థం ఖాళీ స్థలం కొనుగోలు చేయాలని యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజి అధ్యక్షులు మేకల ప్రమోద్‌రెడ్డి పీర్ల ఉత్సవ కమిటి సభ్యుల కోరిక మేరకు లక్ష రూపాయల విరాళాన్ని శనివారం వారికి అందజేశారు.ఈ సందర్భంగా ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడినడ రాజగోపాల్‌రెడ్డి ప్రజలకు చేసే సేవలో భాగంగా ఆయన లక్ష్యాలను ముందుకు తీసుకెళుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు బాతరాజు సత్తయ్య, బాతరాజు నర్సింహ, బాతరాజు శంకరయ్య,పగిళ్ల యాదయ్య, షేక్ జానీ, కొంక అంజయ్య కొంక పెంటయ్య,కొంక కాశయ్య, కొంక నరసింహ,కొంక చంద్రయ్య,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం



**చందంపేట,13జులై,ప్రభాతవార్త:** చందంపేట మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో హైద్రాబాద్ యశోద హాస్పిటల్ డాక్టర్లచే కీ.శే.లు జాలే అండాలమ్మ, వెంకట్ రెడ్డిల జ్ఞాపకార్థం వారి కుమారులు పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి, జెపిఆర్ ఇన్ఫ్రా ఎండి జాలె తిలక్‌రెడ్డిల ఆర్థిక సహాయంతో శనివారం తన సొంత గ్రామమైన చిత్రియాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజలకు మెగా ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిభిరంలో గుండె,కంటి, ఎములకు సంబందించిన ప్రత్యేక వైద్యుబృందంతో 15వందలమందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ తెలిపారు.అంతకుముందు పాఠశాల పరిధిలో మొక్కలు నాటారు. ఉచిత వైద్య శిభిరానికి వచ్చిన ప్రతి పేదవారికి వైద్యం అందించడంతోపాటు ,వివిద గ్రామాలనుండి వచ్చినవారికి భోజన వసతి ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రజలకు అండగా ఉంటూ ఆపదలో వారికి సహాయ సహకారాలు అందిస్తున్న జాలే బ్రదర్స్‌కు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాగరిగారి ప్రీతమ్‌కు గజమాలతో ఘన సన్మానం



**చండూరు,13జులై,ప్రభాతవార్త:** ఎస్సీ సెల్ కార్పోరేషన్ చైర్మన్‌గా నాగరిగారి ప్రీతమ్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం నల్లగొండ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ గజమాలతో ఘనంగా సన్మానించి సుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ,దళిత ప్రజానీకాన్ని అభివృద్ధిపథంలో నడపాలని కోరుకున్నారు.ప్రతి దళితునికి కార్పోరేషన్ ద్వారా న్యాయం చేస్తానని నాగరిగారి ప్రీతం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పెరిక అంజయ్య,జిల్లా కన్వీనర్ బోడ స్వామి,బోడ ప్రభాకర్,ఎస్సీ సెల్ శాలిగౌరారం మండల అధ్యక్షులు పెరిమండ్ల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



**చింతపల్లి,13జులై,ప్రభాతవార్త:** చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిఎన్ రెడ్డి నీలాద్రి హాస్పిటల్స్,మాల్ పద్మావతి హాస్పిటల్‌వారి నేతృత్వంలో వైద్యరంగంలో అనుభవజ్ఞులైన డాక్టర్‌లచే చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తావద్ద సోమవారం ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయబడుతుందని చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కమిటి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిభిరంలో బిపి,షుగర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయనున్నట్లు ,మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రెస్ అసోసియేషన్ కమిటి సభ్యులు కోరారు.

## కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**చిట్యాల రూరల్, జులై13, ప్రభాతవార్త:** కౌలు రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహ, జిల్లా కమిటి సభ్యులు అరూరి శ్రీనులు డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతుల సమస్యలపై గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పంటసాగు చేసే రైతులకు వయసుతో నిమిత్తం లేకుండా రైతుభీమా , ఇన్సూరెన్స్ వర్తింప జేయాలన్నారు. అదే విధంగా కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని, రైతు భరోసా అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం చిట్యాల మండల అధ్యక్షులు లడే రాములు, మండల నాయకులు సుర్కంటి బుచ్చిరెడ్డి, లడే శ్రీను, మురాల అంజయ్య, బైరగొండి శివయ్య, లింగయ్య, బైరగొండ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు వేయాలి : సిపిఎం



**సంస్థాన్‌నారాయణపురం, జూలై 13 ప్రభాతవార్త** సంస్థాన్ నారాయణ పురం మండలం శేరిగూడెం గ్రామంలో నెలకొన్న సమస్య లను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో నెలకొన్న సమస్యలపై నిరసన ర్యాలీలు నిర్వహించారు. శేరిగూడెం నుంచి నాగవారి గూడెం వరకు బిటి రోడ్డు వేయాలని, ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని, రైతులకు రుణమాఫీ చేయాలని, మహిళలకు రూ.2500లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.భిక్షం, గుంటోజు సుదర్శనచారి, గాలయ్య, మల్లారెడ్డి, బండారు మల్లారెడ్డి, సత్తయ్య, బస్వారెడ్డి, నర్సిరెడ్డి, జంగారెడ్డి, వెంకటాచారి, కృష్ణయ్య, మల్లయ్య, నర్సిరెడ్డి, నరసింహా, యాదయ్య, రాఘవరెడ్డి తదితరులున్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, జూలై 13 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తను తన సొంత మనిషిలా చూసుకునే జిల్లా మంత్రి అందరికీ ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి కార్యకర్తల పట్ల తనకున్న అంకిత భావాన్ని నిరూపించు కున్నారు.మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త పంగ రాజు (28) ఇటీవలి గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలుసుకుని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.అతని భార్య రాధిక గర్భవతి కాగా రెండు సంవత్సరాలు ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలుసుకుని ఎంతో బాధను వ్యక్తం చేస్తూ వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.వెంటనే మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు స్థానిక నాయకులతో లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజు కుటుంబ సభ్యులకు అందించడంతో పాటు వారి పిల్లల మొత్తం చదువు ఖర్చులను తాను స్వయంగా భరిస్తానని భరోసా కల్పించారు.కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు దాసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, మాండ్ర గ్రామ



శాఖ అధ్యక్షుడు దొండ రమేష్, మాజీ సర్పంచ్‌లు కొమ్మనబోయిన మల్లేష్, దామర ఉదయ్ కుమార్, నాయకులు బండ శ్రీకా ంత్ రెడ్డి, గుండు నర సింహా, పంగ రామలింగయ్య, యాట కృష్ణయ్య, యాట వెంకన్న, దొండ మచ్చ గిరి, దొండ అంజయ్య మరియు రాజు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజాపేట మండలంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

-అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరికలు
-పలువురు ప్రముఖులతో 500 మందికి పైగా పార్టీ ఫిరాయింపు
-ఎన్నికల ముందు నుండి తన మార్కు రాజకీయాలు చూపిస్తున్న బీర్ల శంకర్





**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు సుమారు 500 మందికిపైగా శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి సమక్షంలో, ఎన్నికల ముందు నుండి మండల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న తన మార్కు రాజకీయం చూపుతున్న బీర్ల శంకర్ పర్యవేక్షణలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి భారీగా చేరికలు జరిగాయి. రాజాపేటలోని గెస్ట్ హౌస్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు గొల్లపల్లి రాంరెడ్డి, ఆర్కాల గాల్ రెడ్డి, కాయితి శ్రీనివాస్ రెడ్డి, రేగు సిద్దులు, మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, నకిర్తి కనకరాజు, పాండవుల భాను ప్రకాష్ గౌడ్, కలకోటి జంపయ్య, పుల్లంగారి సిద్దయ్య, బిల్ల శ్రీనివాసులు, బెడిద రాము, రేగు అనిల్, కోయ బాలరాజు, పెద్దోళ్ల కార్తీక్, ఇతర ముఖ్య నాయకులు ఆయా గ్రామాల నుండి తన అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆలేరు నియోజకవర్గం బీర్ల ఐలయ్య చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో తాము కూడా భాస్వామ్యం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధి కోసం ప్రజల ప్రాంత సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ వారందరూ నిరంతరం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు బాలరాజు గౌడ్, నమిల కేదారి గౌడ్, పాండవుల బసవరాజు గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌లు పర్యటించిన పనుల్లో పురోగతి కరువు

**-పాఠశాలలు ప్రారంభమై ఒక మాసం**
**-అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై తల్లిదండ్రుల పెదవి విరుపు**
**-ఎంబీలు చేయకుండానే రూ.18.91లక్షల నిధుల చెల్లింపు..!**

చిట్యాల, జూలై 13, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించింది. నిధులతో పాఠశాలల పున:ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పనులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్‌లుగా విఒ అధ్యక్షులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. మండలంలోని 24పాఠశాలలకు మరమ్మతుల కల్పన కోసం ఎంపిక చేసి రూ.79.17లక్షల నిధులను మంజూరు చేసింది. ఇట్టి నిధులతో విద్యుత్తు సరఫరా మరమ్మతులు, పాఠశాలలో మైనర్ రిపేర్లు, తాగునీటి సరఫరాకు, గర్ల్స్ టాయిలెట్స్ 2, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాల్సి ఉంది. పాఠశాలలకు కేటాయించిన నిధులు ఇలా ఉన్నాయి. గిద్ద ముత్తారం పాఠశాలకు రూ.4.36లక్షల నిధులు, ఎంపీపీఎస్ వెంచరామికి రూ.2.30, ఎంపీపీఎస్ ఒంటిప్ప తండాకు రూ.3.70, ఎంపీపీఎస్ ఛైన్‌పాకకు రూ.1.90, గౌటు(డిఎన్‌టి) ఎంపీపీఎస్ అందుకుతండాకు రూ.1.07, ఎంపీపీ యుపిఎస్ అందుకుతండాకు రూ.2.46, ఎంపీపీఎస్ నవాబుపేట(హెచ్‌డబ్ల్యు)4.50, ఎంపీ యుపీఎస్ చింతకుంట రామయ్యపల్లికి రూ.3.80, ఎంపీపీఎస్ నవాబుపేటకు 2.95, ఎంపీపీఎస్ కైలాపూర్‌కు 2.30, ఎంపీపీఎస్ కొత్తపల్లి 2.60, ఎంపీపీఎస్ లక్ష్మీపూర్ తండాకు 5లక్షలు, ఎంపీపీఎస్ పాసిగడ్డ తండాకు 5.75, ఎంపీపీఎస్ కొత్తపుటకు 4లక్షలు, ఎంపీపీఎస్ ఒడితలకు 4.70, ఎంపీపీఎస్ గాంధీనగర్‌కు 3,25, ఎంపీపీఎస్ భీష్మనగర్‌కు 2.60, ఎంపీపీఎస్ భావుసింగ్‌పల్లికి 3.40, ఎంపీపీఎస్ తిరుమలాపూర్‌కు 4.15, ఎంపీపీఎస్ వెంకట్రావుపల్లి(సి)కి 3,10, ఎంపీపీఎస్ ఏలేటి రామయ్యపల్లికి రూ.2.40, ఎంపీపీఎస్ ముచినిపర్తికి 4.50, ఎంపీపీఎస్ దూత్‌పల్లికి 2,40లక్షల నిధుల చొప్పున పాఠశాలలకు కేటాయించింది. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతినీ బట్టి రూ.18.91లక్షల నిధులను మాత్రమే ఎంబీలు లేకుండా చెల్లించినట్లు తెలుస్తోంది. విద్యుత్తు సరఫరా ఏర్పాట్లు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని, మైనర్ రిపేర్‌లు 10పాఠశాలల్లో జరుగు తున్నట్లు పేర్కొన్నారు. మరుగుదొడ్ల పనుల విషయంలో పురోగతి రావాల్సి ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. పాఠశాలల ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలని, అప్పటి కలెక్టర్ భవేష్ మిశ్రా, ప్రస్తుత కలెక్టర్ రాహుల్ శర్మలు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను ప్రత్యక్షంగా పర్య టించినప్పటికీ పనులు పూర్తికాకపోవడం విమర్శలకు తావిస్తుంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పనుల్లో నాణ్యత కొరవడిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బిల్లు చెల్లింపుల్లో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి బిట్లుకు అధికారులు ముందస్తుగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. పనుల పురోగతిపై ఎంపిడీఓను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు మౌళిక వసతులను అందుబాటులో ఉంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వార్తకు స్పందన

## ..స్పందించిన అధికారులు

## ....కృష్ణ వాటర్ లీకేజి పైపుల మరమ్మత్తులు

మర్రిగూడ,13జూలై,ప్రభాతవార్త:


అధికారుల పాలనాతీరు మారలేదు
... కృష్ణ కృష్ణా....

గత నెల రోజులుగా మర్రిగూడ మండల కేంద్రంలోని భారత్ గార్డెన్ ఎదురుగా కృష్ణ వాటర్ మెయిన్ పైపులైన్ లీకేజి అవుతుండటంతో "అధికారుల తీరుమారలేదు..కృష్ణ కృష్ణా..." అనే శీర్షికతో శనివారం వార్త దినపత్రికలో ప్రచురితమైంది.వెంటనే స్పందించిన అధికారులు ఈ నెల 13న మరమ్మత్తులు చేపట్టారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులు వార్త కథనంపై స్పందించి మర్రిగూడ మండల అధికారులను ఈ విషయం చర్యలు తీసుకోవాలని,వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.దీంతో యంత్రాల సహాయంతో సంబంధిత అధికారులు మెయిన్ పైపు లీకేజికి మరమ్మత్తులు చేయించి కృష్ణ నీరు లీకేజి కాకుండా చేశారు.దీంతో గ్రామస్తులతోపాటు పలువురు అధికారులకు, వార్త దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.





# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన వరంగల్ కలెక్టర్

హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 13, ప్రభాత వార్త :



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఖిలా వరంగల్ మండలంలోని జక్కులొద్ది తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కాలేజీను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కంప్యూటర్ గదిని, వంటశాలలను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి సబ్జెక్టుల వారిగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కలిగించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. బోధిస్తున్న విద్య, అందుతున్న సేవల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అడిగారు. కళాశాల ఆవరణలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భోజనం, విద్య, పాఠశాల నిర్వహణ సక్రమంగా జర గాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. విద్యార్థులకు రోజువారీగా అంది స్తున్న మెనూ గురించి ఆరా తీశారుఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జక్కులొద్ది నుండి పాఠశాలకు రహదారి బాగులేనందున రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ బిక్షపతి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుంది

## బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*నల్లగొండ అర్బన్, జూలై 13, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ భవన్ (ఐటిటవర్ వద్ద) ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి బాపూలే, సావిత్రిబాయిపూలేల విగ్రహాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలకు విద్య ఉండకూడదనే మూడ నమ్మకాలు ఉన్న సమయంలోనే సావిత్రిబాయిపూలే మహిళా విద్య కోసం ఎంతో కృషి చేశారని, పాఠశాలను స్థాపించారని అన్నారు. సావిత్రిబాయిపూలే జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత బీసీ కార్పోరేషన్లకు నిదులు మంజూరు చేశామని తెలిపారు. రాబోయే కాలంలో బలహీన వర్గాలకు మంచి జరగాలన్న ఆలోచనతో కులగణను చేపట్టేందుకు నిర్ణయించామని అలాగే రూ. 150 కోట్ల కేటాయించినట్లు తెలిపారు. దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కుల వృత్తును ప్రోత్సహించడమే కాకుండా, వృత్తులకు ఆర్థిక పరిపుష్టిని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా కుల వృత్తులకు ప్రోత్సహం, బిసి పారిశ్రామికవేత్తలకు సహకారం అందించేలా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, గత ప్రభుత్వ హయాంలో ఉన్న బకాయిలను దశలవారీగా తీరుస్తున్నామని చెప్పారు. గురుకులాలు, వసతి గృహాలలో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు భోజనం, వసతి,బట్టలు, సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే గురుకులాలలో 6000 మందిని



శాశ్వతంగా నియామకాలు చేపట్టి ప్రైవేటుకు దీటుగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలేల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరిని విద్యావంతులను చేయాలిన్నదే తమ లక్ష్యమని, ఇందుకోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రూప్ 1 పరీక్షల్లో బిసిల నుండి 4500 మంది ఎంపికయ్యారని తెలిపారు. అమరవీరుల కటుంబాలకు రూ. 25 వేల పెన్షన్ త్వరలోనే ప్రభుత్వం ఇవ్వనుందని ఆయన అన్నారు. అదేవిధంగా 250 గజాల ప్రభుత్వ స్థలం ఇచ్చే ఎంపిక కార్యక్రమం త్వరలోనే చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి సహకారం అందించే విషయం సైతం మంత్రివర్గంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోటమిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బీసీలు, అణగారిన వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లి నియోజకవర్గంలో 80 కోట్ల రూపాయలతో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లను నిర్మించనుందని తెలిపారు. నల్గొండలో ఎస్ఎల్బీసీ కాలనీ వద్ద ఈ హాస్టల్‌ను నిర్మించనుందని తెలిపారు. నల్గొండలో ఎస్ఎల్బీసీ కాలనీ వద్ద ఈ హాస్టల్‌ను నిర్మించనున్నామని విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. అందరూ బాగుపడతారని మహిళలు చదివితేకుటుంబం బాగుపడుతుందని, ప్రఘాడంగా విశ్వసించి మహిళలకు విద్య నేర్పించిన గొప్పమహానుభావురాలు సావిత్రిబాయి పూలే అని మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా నల్గొండ జిల్లా కేంద్రంలోనే మహాత్మజ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మమాత్మజ్యోతిబాపూలే, సావిత్రిబాపూలే ఆశయాలు, ఆదర్శాల కనుగుణంగా అందరూ పనిచేయాలని, లింగ బేధం లేకుండా అందరూ చదువుకోవాలని కోరారు. జిల్లాలోని బిసి గురుకులాలు, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, ఫీజు రియింబర్స్మెంట్ ఇతర సమస్యలకు తన ఎమ్మెల్యే నిధుల నుండి కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేసేందరుకు మంత్రి సమ్మతి తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ జోకురి రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మాల మోహన్‌రెడ్డి, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జుజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు చక్రధర్ రామరాజు, జిల్లా కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కాసోజు విశ్వనాథం, సోమ మల్లయ్య, చొల్లేటి రమేష్, వివిధ కుల సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కంకర తేలిన రోడ్డు, ప్రజలకు ఇక్కట్లు

**-గుత్తేదారుల నిర్లక్ష్యం ... అధికారుల అలసత్వం**

**-అసంపూర్తిగా మిగిలిన రోడ్డు**

**-ముందుకు సాగని పనులు**

*శాలిగౌరారం, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన శాలిగౌరారం నుంచి ఉట్కూరు మీదుగా మాదారం చొల్లగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం 20.06.2023న ఏడు కిలోమీటర్లు ప్రతిపాదించి శంకుస్థాపనను మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా మండల కేంద్రం నుంచి దాదాపు ఒక కిలోమీటర్ వరకు సీసీ రోడునఉడ వేశారు. సీసీ రోడ్డు వేసి సంవత్సరం పూర్తి కాకముందే కంకర తేలి ఉండడంతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మిగతా వేయవలసిన రోడ్డు పెండింగ్‌లో ఉండి అతీ గతి లేదు. దీనికి తోడు ఇటీవల కురిసన వర్షాలకు గుంతలు ఏర్పడి కంకర తేలడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో రాత్రి వేళలో రోడ్డు పక్కన వాహనాలు మళ్ళించాలంటూ ప్రాణాలు గుప్పెట్లో



పెట్టుకోవాల్సిందే. ధ్వంసమైన రోడ్డుపై రాకపోకలు సాగించడంతో ధ్వంసమైంది. మూలమలుపు కావడంతో ప్రమాదాల భారిన పడుతున్నామని, వాహనాలు కూడా దెబ్బతింటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఏడాది పూర్తవుతున్న పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పూర్తిగావించాలని, అదేవిధంగా కంకర తేలిన సీసీ రోడ్డును మంచిగా మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ఘనంగా పూరీ రథయాత్ర

*మిర్యాలగూడ, జూలై 13 ప్రభాతవార్త*

భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్ అధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ పట్టణంలో జగన్నాథ రథయాత్రను ఘనంగా నిర్వహించారు.మెయిన్‌బజార్ ఒన్‌టౌన్ స్టేషన్ ఎదుట నుండి ప్రారంభమైన రథయాత్రకు మంగళహారతి పూజల అనంతరం పరమహంస ప్రభుజీఅధ్వర్యంలో భక్తులు కీర్తనలు భజనలు అలపిస్తూ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. రథయాత్రలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

*నూతనకల్,13జులై,ప్రభాతవార్త:*



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి సిఐ శ్రీను ప్రజలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల ఫోన్ చేసి బ్యాంక్ అకౌంట్ నెంబర్లను ,ఎటిఎం పిన్ నెంబర్లను అడిగినప్పుడు అప్రమత్తమై వారికి ఎలాంటి నెంబర్‌లు తెలియజేయవద్దని అన్నారు.అలాంటి కాల్స్ వచ్చినప్పుడు ఖచ్చితంగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఎవరైనా సైబర్ గురైనట్లయితే వెంటనే పోలీసులను సంప్రదించాలని ,దానివల్ల ఖచ్చితంగా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జూకూరు సైదులు,హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, సిబ్బంది దామోదర్‌లు పాల్గొన్నారు.

# దసరా వరకు జిల్లాకు 30 డీలక్స్, 30 ఎక్స్ ప్రెస్ బస్సులు మంజూరు చేస్తా





## బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*నల్లగొండ అర్బన్, జులై 13, ప్రభాతవార్త :*

దసరాలోపు ఉమ్మడి నల్గొండ జిల్లాకు 30 డీలక్స్ బస్సులు, 30 ఎక్స్‌ప్రెస్ బస్సులను మంజూరు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని నల్గొండ బస్టాండ్‌లో శనివారం ఆయన బస్సు డిపోలో నల్గొండ - హైదరబాద్‌కు ఒక ఏసీ బస్సును, 4 డీలక్స్ బస్సులను, పల్లెవెలుగు బస్సును రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి డిపోకు పునర్ వైభవం తీసుకొచ్చి అక్కడినుండి అన్ని ప్రాంతాలకు బస్సులు నడుపుతామని ఆయన అన్నారు. నల్గొండ నుండి తిరుపతి, హైదరాబాద్‌లకు ఏసీ బస్సులను మంజూరు చేస్తామని రాష్ట్ర ట్రాన్స్పర్ట్ బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నష్టాలలో నడుస్తున్న ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు.

ఆర్టీసీ సంస్థను, కార్మికు లను సంరక్షించేందుకు నూతన ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నదని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల లోపే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేశామని తెలిపారు. మరో 1500 బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో 7 బస్సు డిపోలు ఉన్నాయని, 645 బస్సులు రెండు లక్షల 55000 కిలోమీటర్లు ప్రమాణించి, 3 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా పరిధిలోకి వచ్చే నార్కట్‌పల్లి బస్సు డిపోకు పునర్ వైభవాన్ని తీసుకువచ్చి అక్కడి నుండి అన్ని ప్రాంతాలకు బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంలో భాగంగా 21% డిఎని ఇచ్చామని, 280 కోట్ల బకాయిలలో 80 కోట్లు ఇదివరికే ఇవ్వడం జరిగిదని తెలిపారు. రూ. 200 కోట్లలను ఈ నెలాఖరు నాటికి వారి వారి ఖాతాలలో జమ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆర్టీసీ బలోపేతంలో భాగంగా నూతనంగా 3035 ఉద్యోగాలను భర్తి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసిని ఆపరేషన్ నష్టాల నుండి బయటకు తీసుకువచ్చే విధంగా ప్రభుత్వ సహకారంతో ముందకు నడిపిపిస్తున్నామని చెప్పారు. అన్ని జిల్లాల నుండి హైదరాబాద్‌కు ఏసీ బస్సులు నడపాలని నిర్ణయం తీసు కున్నామని అవసరమైతే అసెంబ్లీ నియోజక వర్గాల నుండి రాష్ట్ర రాజధానికి ఏసీ బస్సులను నడుపుతామని,ముందుగా జిల్లా కేంద్రాల నుండి ఏసీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్ల డించారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుండి హైదరాబాద్‌కు ఎలాంటి లోటుపాట్లు లేకుండా బస్సులు నడిపి ప్రయాణికులను సురక్షితంగా చేరవేస్తామని చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండవ రోజే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందని, 60 నుండి 70 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. టీజీ ఆర్టీసీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అప్పుల్లో ఉన్న ఆర్టీసీని పైకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. హైదరాబాద్ తర్వాత ఆరు అసెంబనఈల నియోజకవర్గాలు, 35 లక్షల జనాభాను కలిగి అతి పెద్ద జిల్లాగా నల్గొండ ఉందని, అందువల్ల నల్గొండ జిల్లాకు ప్రత్యేకంగా 25 బస్సులతో పాటు నార్కెట్‌పల్లి ఆర్టీసి డిపోకి పునర్ వైభవం తీసుకురావాలని, ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తానికి 100 బస్సులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్‌టిసి ఆర్‌ఎం రాజశేఖర్, డిప్యూటీ ఆర్‌ఎం శివ శంకర్, ఆర్టీసి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వంతో అటకెక్కిన గుట్కాల నిషేధం

-విచ్చలవిడిగా గుట్కా విక్రయాలు

-ఆర్ధికంగా.. ఆరోగ్యంగా చితికి పోతున్న యువత

-తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*





విద్యార్థులు, యువకులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించక వ్యసనపరులతో స్నేహం చేసి దురాలవాట్లకు దగ్గరై తమ బంగారు భవిష్యత్తును చేజేతలు నాశనం చేసుకుంటున్నారు. తాగుడుకు బానిసై కొందరు, గుట్కాలకు, గంజాయికి బానిసై మరికొందరు ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుని అప్పుల పాల అవడమే గాక ఆసుపత్రుల పాలవుతున్నారు. తమ తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తులు అమ్మి అప్పులు తీర్చుకునే పరిస్థితి ఏర్పడుతుంది. వీటన్నింటికి కారణం చెడు స్నేహాలు, దుర అలవాట్లు, ఈ దురాలవాట్లను దూరం చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన నిషేధ చట్టం అధికారుల నిర్లక్ష్యంతో అటకెక్కుతోంది.

రోజురోజుకు సమాజపరంగా పరిజ్ఞానం పెరుగుతుంటే తామేం తక్కువ అన్నట్లు యువత అపరిపక్వ పరిజ్ఞానంతో సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రభుత్వం గుట్కా, గంజాయి, మాదకద్రవ్యాలను నిషేధిస్తూ మే 30న ప్రకటన చేసినప్పటికీ అధికారులు మాత్రం మాకెందుకులే అన్నట్లు వ్యవ హరిస్తుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలని, తమలా వ్యవసాయం, అడ్డ కూలీలుగా కష్టపడకూడదని రాత్రనకా, పగలనకా, తిండి తిన్న తినకపోయినా కష్టపడి తమ పిల్లలను చదివిస్తున్నారు. ఇవేమీ పట్టనట్లు కొంతమంది వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అక్రమ వ్యాపారులు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో వ్యాపారుస్తులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. హైదరాబాద్‌కు దగ్గరలో ఉండడం వల్ల భువనగిరి ప్రాంతంలో పలు వార్డుల్లో విచ్చలవిడిగా గుట్కాలు, గంజాయి సిగరెట్లు సైతం కిరాణా షాపులలో, రెస్టారెంట్‌లో నిత్యావసర సరుకులు మారాయని బహాటంగానే చెప్పుకుంటున్నారు. గతంలో పలుమార్లు గంజాయి పట్టుబడినప్పటికీ కేసులు పెట్టి చేతులు దులుపుకోవడం కాకుండా పోలీసులు గట్టి నిగా ఏర్పాటు చేయాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఎపిటోమ్ వెంచర్‌లో అక్రమంగా గుట్టల బ్లాస్టింగ్

రైతుల పొలాల్లోకి ఎగిరిపడ్డ బండరాళ్లు

పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతులు



**చౌటుప్పల్, జూలై 13 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగపడల్లి గ్రామ పరధిలోని ఎపిటోమ్ వెంచర్‌లో ఉన్న గుట్టలను అక్రమంగా బ్లాస్టింగ్ చేసి తొలగించే పనులు చేపట్టారు. ఈ క్రమంలో సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాల్లో పెద్ద ఎత్తున రాళ్లు పడి వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విషయంపై చెరుకు పద్మ పంట దెబ్బతిన్నదని ఆరోపిస్తూ శనివారం పోలీసులకు పిర్యాదు చేశారు. వ్యవసాయ భూముల్లో ప్రమాదకరంగా రాళ్లు పడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆరోపించారు. ఈ మేరకు పోలీసులు ధర్యాప్తు జరుపుతున్నారు.



# నార్కట్‌పల్లి డిపోకు పూర్వ వైభవం కల్పించాలి

*నార్కట్‌పల్లి, జులై 13 ప్రభాతవార్త*



రాష్ట్రంలోనే తొలి బస్‌డిపోగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మింపబడిన నార్కట్‌పల్లి బస్‌డిపోకు పూర్వ వైభవం కల్పించాలని, తద్వారా మండల అభివృద్ధికి, ప్రయాణీకుల సమస్యల పరిష్కారానికి దారి చూపాలని రాష్ట్ర రావాణ మరియు బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాన్ని అందించారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్యల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శనివారం ఆయనకు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు.బైపాస్ నిర్మాణం పూర్తయిన తరువాత అసలు గ్రామంలోని బస్టాండ్‌కు బస్సులు రాకపోవండతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు.అదే విధంగా గత ప్రభుత్వం అనాలోచిత చర్యల కారణంగా బస్‌డిపోను తరలించి కేవలం బస్టాండ్‌కే పరిమితం చేయడంతో బస్సుల రాకపోకలు పూర్తిగా తగ్గిపోయి వివిధ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణకుల వెతలకు పరిస్కారం చూపాలని కోరారు.బస్‌డిపోను పునరుద్ధరించడంతోపాటు బస్సుల సంఖ్యను పెంచాని కోరారు.కర్యాక్రమంలో నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్, నరేందర్ రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేను నా మిర్యాలగూడని ఉద్యమంగా పాటించాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూలై 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గ పరిశుభ్రత కోసం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) చేపట్టిన నేను నా మిర్యాలగూడకార్యక్రమం ఉద్యమం లాగా విజయవంతంగా కొనసాగుతోంది. మూడో రోజైన శనివారం పట్టణంలోని అశోక్‌నగర్, రెడ్డికాలనీ, ముత్తిరెడ్డికుంట, ఈదులగూడె, హౌజింగ్‌బోర్డు కాలనీల్లో పారిశుద్ధ్య చర్యలను ఎమ్మెల్యే స్వయంగా





పరిశీలించి పారిశుద్ధ్య వ్యర్థాలనుతొలగించారు. అంటువ్యాధుల వ్యాప్తికి కారణమైన దోమల నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.పరిశుభ్రత కోసం చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం ఈదులగూడ మున్సిపల్‌పార్క్‌లో పారిశుద్ధ్య కార్మికులతో ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేసి నేను మీలో ఒకడినంటూ స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి,ముదిరెడ్డి నర్సిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుపొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, నల్లగొండ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు ఎంఎ సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఎంఎ అరీఫ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అజారుద్దీన్, నాయకులు అబ్దుల్లా, చక్రీనాయక్, కోదాటి అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ రవాణ కేసులో మరో ఇద్దరి అరెస్ట్

## -ఇప్పటికే మొత్తం 8మంది అరెస్ట్ రిమాండ్

## -వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, జూలై 13 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ సివిల్‌సప్లయ్‌గోడౌన్ నుండి ఏపికి రేషన్ బియ్యం తరలిస్తూ వాడపల్లి పోలీసులకు పట్టుబడిన కేసులో తాజాగా మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు.శనివారం మిర్యాలగూడ డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వివరాలను వెల్లడించారు. హుజూర్‌నగర్ నుండి ఏపికి తరలిస్తున్న 22 టన్నుల రేషన్ బియ్యం లారీని వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి ఈనెల 5న చేపట్టిన తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందన్నారు.ఈ కేసులో చిలుకూరు మండలం నారాయణపురంకు చెందిన హుజూర్‌నగర్ ఎంఎల్ఎస్ పాయింట్ ఆర్ఐ షేక్ అబ్దుల్ నబి, హుజూర్‌నగర్ ఎంఎల్ఎస్ పాయింట్(స్టేజి-2) కాంట్రాక్టర్ ఊరుకొండ సంతోష్, ఇదే నియోజకవర్గ పరిధిలోని మేడారం, బక్కయ్యగూడెం రేషన్ డీలర్లు కరణం పాండయ్య, కోన సత్యనారాయణ, దాచేపల్లికి చెందిన లారీ డ్రైవర్ మాదినేటి చంద్రశేఖర్, పెంచికల్‌దిన్నెకు



చెందిన మద్ది నరేష్‌లను ఇప్పటికే అరెస్ట్ చేయగా శనివారం ఇదే కేసుకు సంబంధించి పిడుగురాళ్లకు చెందిన జోగుబర్తిముక్కంటేశ్వర్‌రావు, దాచేపల్లికి చెందిన కల్లూరి లింగయ్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. మరో ప్రధాన సూత్రదారి నర్సింహారావు పరారీలో ఉండగాప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ ఇరుగు రవిలున్నారు.

## మొహర్రం మజ్లిస్ మాతం ఏర్పాట్లను పర్యవేక్షించిన డీసీపీ

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించే మొహర్రం మాతం, మజ్లిస్(ధార్మిక సభల) ఏర్పాట్లను భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర పర్యవేక్షించారు. శనివారం ఖాజి మొహిల్లాలోని బీబీకా అషూర్ ఖానా, ఖిల్లా పీర్ల చావడీలను సందర్శించారు. 10వ మొహర్రం ఈ నెల 17న మాతం ప్రదర్శన కొనసాగే ప్రదేశాలు పీర్ల చావడీ, హైదరాబాద్ చౌరస్తాలోని కర్బలా మైదానం, హజ్రత్ సొంటే పీర్ దర్గాలను సందర్శించారు. ప్రశాంత వాతావరణంలో మాతం ప్రదర్శన కొనసాగేలా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులకు కొనసాగేలా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసులు, షియా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ రజా హుస్సేన్, సయ్యద్ కల్బే హుస్సేన్, అద్నాన్ రజా, లయాఖ్ అలి, సయ్యద్ హైదార్ పాల్గొన్నారు.



## వసతి గృహాలను సందర్శించిన బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు దాసరి స్వామి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో సౌకర్యాలు, వారికి నాణ్యమైన భోజనం, బ్యాగుల, నోట్‌బుక్స్ పై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్, జిల్లా ఇన్చార్జ్ మాన శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు దాసరి స్వామి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# పేద విద్యార్థికి చేయూత

## వార్డు ఇంచార్జి బిక్షంయాదవ్

*మిర్యాలగూడ, జూలై 13 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని 28వ వార్డుకు చెందిన పదవ తరగతి విద్యార్థిని తనీషాకు రూ.4వేల విలువ నోట్‌పుస్తకాల, మేటీరియల్‌అందజేసినట్లు 28వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జి గంగుల బిక్షంమహేశ్వరియాదవ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వార్డుల్లో మంచినీటి సమస్యను తీర్చేందుకు సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు.గతంలో రిక్షా కార్మికునికి రూ.5వేలనగదు, 25కిలోల బియ్యాన్ని అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు వార్డుల్లో పలు కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

## ఇంజనీరింగ్ కళాశాలల సమస్యలపై సిఎంకు వినతి

### -మీనా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మహిమూద్‌అలీ

*మిర్యాలగూడ, జూలై 13 ప్రభాతవార్త*



ఇంజనీరింగ్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం శనివారం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి హైద్రాబాద్‌లో వినతిపత్రాన్ని సమర్పించారు. నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సిఎంకు అయా కళాశాలలయాజమాన్యాలతో పాటు మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ కలిసి వినతిపత్రాన్నిసమర్పించిన వారిలో ఉన్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారంతో పాటు ఫీజు రీయంబర్స్‌మెంట్‌బకాయిలను విడుదల చేయాలని వినతిలో కోరినట్లు పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవల ఉత్సవం

*మేళ్లచెరువు జూలై 13 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శని వారం సందర్భంగా పల్లకీ సేవల ఉత్సవం, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**ధూళిపాల ధనుంజయ నాయుడు**

పెన్‌పహాడ్,13జులై,(ప్రభాతవార్త):

మా వనరులు మాకు ఉన్నాయి,మా వనరులపై మాకు అధికారం కావాలని యాచక దశనుండి శాసక దశకు తెలంగాణ రావాలని ,మా తెలంగాణ మాకు కావాలని నినదించిన ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.గత ప్రభుత్వం కెసిఆర్ జయశంకర్‌ను జాతిపితగా ప్రకటించకపోవడం,నిర్లక్ష్యం చేశారని అన్నారు.పలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేశారని,సిద్ధాంత కర్తగా పేరొందిన జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో ఘన చరిత్ర ఆయనదన్నారు.నాడు ఉద్యమానికి నాంది పలికి తెలంగాణ కోసమే జీవించారని,తెలంగాణ అంటే



జయశంకర్,జయశంకర్ అంటే తెలంగాణ అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆయనను గౌరవించి తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

# సూర్యాపేట వార్త

## సి.యం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

రామన్నపేట, జూలై13 (ప్రభాతవార్త



పట్టణానికి చెందిన మేడి శంకరయ్య, వి.నరసింహలకు ఇటీవల అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందగా సి.యం రిలీఫ్‌ఫండ్ కోసం ధరఖాస్తు చేసుకున్నారు. జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడి, స్థానిక శాసనసభ సభ్యులు వేముల వీరేశం, భువనగిరి ఎం.పి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిల చొరవతో ఒక్కొరికి 31,500 చొప్పున చెక్కులు మంజూరుకాగా శనివారం మాజీ ఎం.పి.టీ.సి వనం హర్షిణిచంద్రశేఖర్ బాధితులకు అంజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ పట్టణ అదక్షులు ఎం.డి జమీరుద్దీన్, మేడి శంకరయ్య, వనం నరసింహ, పాలసంఘం చైర్మన్ గొరిగె శేఖర్, గొలుసుల ప్రసాద్, ఎం.డి కరీం, సైదాచారి, ధర్వకుమార్, మహేష్ పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సీమంతాలు

ప్రభాతవార్త, సూర్యాపేట:

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేద మహిళలకు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నూతన పట్టు వస్త్రాలు సమర్పించి సీమంతాలు నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ గోరింటాకు మహోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి మాట్లాడుతూ.. గర్భవతి అయిన మహిళలకు శ్రీమంతం వేడుక ఎంతో ఆనందం కలిగించడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పలువురు దాతలను సన్మానించారు. కోలాటాలు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి నేషనల్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్,



ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, జాయింట్ సెక్రెటరీ బిక్కు మల్ల కృష్ణ, ఐపిసి గుండా ఉపేందర్, వనిత క్లబ్ ఆర్‌సి గుండా సుధా మాధురి, వాసవి క్లబ్ జెసి పసుపర్తి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కోర్టుకు రూ.5వేలు జరిమానా

ప్రభాతవార్త, సూర్యాపేట:

సూర్యాపేట పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్(శరభమ్మ హోటల్) ప్రాంతంలో గల రాయల్ ఫుడ్ కోర్ట్ పరిసరాలు, లోపల అపరి పరిశుభ్రంగా ఉన్నందున మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసు ఆదేశాల మేరకు సానిటరీ అధికారులు, జవాన్లు, సిబ్బంది తనిఖీ చేసి ఇట్టి ఫుడ్ కోర్టు యాజమాని జానీపాషాకు రూ.5వేలు పెనాల్టీ వేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో హోటల్స్ యాజమాన్యాలు, పెట్టి వెండర్స్ వ్యాపారం చేసే వారు ఎవరు అయిన తమ పరిసరాలను, హోటల్స్ లోపల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ముగిగి, పులిసి పోయిన, నిల్వ ఉంచిన పదార్థాలను వాడిన అట్టి హోటల్స్‌ను సీజ్ చేయడంతో పాటు భారీ మొత్తంలో పెనాల్టీలు వేయడం జరుగుతుందన్నారు. హోటల్స్ చుట్టూ ప్రక్కల వారికి ఇబ్బంది కలగకుండా వ్యాపారం చేసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు సారగండ్ల శ్రీనివాస్, బూర సతీష్, హెల్త్ అసిస్టెంట్ మాస్కపురం సురేష్, జవాన్లు మొలకల పల్లి పరుశురాములు, పిడమర్తి ప్రసాద్, దండు ఉపేందర్, జి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

గూడూరు, జూలై 13, ప్రభాతవార్త

మండలంలోని వెంగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అంగోతు ఈర్య అనారోగ్యంతో మృతి చెందగా దహన సంస్కార ఖర్చుల కొరకు ఆ గ్రామస్తుల కొందరు తమ వంతు సాయమందించారు. గ్రామానికి చెందిన కుందూరు శోభన్‌రెడ్డి, కట్ల విష్ణుల ఆధ్వర్యంలో వారి బృందం కలిసి రూ.7వేలను శనివారం అందజేసారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని దుర్గయ్యచ బొడ్డు సూర్యనారాయణ, టి రాఘవరెడ్డి, ఎ యాదగిరి, చక్రి, మంగీలాల్, సాయిలు, బిక్కు, సంతోష్ పాల్గొన్నారు.

# కెమికల్ కంపెనీ ఆగడాలు అడ్డుకోరా

**-మూగజీవాలు బల్తెతున్న ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న కెమికల్ కంపెనీలు**

**-అధికారులు తనిఖీ చేసి రిపోర్ట్ కాకముందే మరో మూగజీవి బలి**

ప్రభాతవార్త బొమ్మలరామారం:

కెమికల్ కంపెనీ ఆగడాలు రోజురోజుకు మితిమీరుతూనే ఉన్నాయి. కెమికల్ కంపెనీలు వదిలిన విష రసాయనాలతో అభం శుభం తెలియని మూగజీవులు దప్పిక తీర్చుకోవడానికి చెరువుల దగ్గర వెళ్లగా అవి విష నీళ్లను త్రాగిన వెంటనే చనిపోయిన సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో కెమికల్ కంపెనీ వదిలిన విష జలాలను త్రాగి రూ.1,50,000 విలువ గల గేదె చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది. గత 15 రోజుల క్రితం బాలాజీ కెమికల్ కంపెనీ వారు వదిలిన విషజలాలతో 30 గొర్లు చనిపోగా అది మరవక ముందే మరో గేదె చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రామలింగంపల్లి గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు రావడంతో లిఖితపూర్వకంగా కెమికల్ కంపెనీ ఆగడాలను అరికట్టాలని గ్రామస్తులందరూ వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి రామలింగంపల్లి గ్రామ చెరువులను పరిశీలించి చెరువుల నుండి నీళ్లను సేకరించి ల్యాబ్ పంపగా రిపోర్టు రాకముందుకే మరో మూగ జీవి బలైపోయింది అని గ్రామస్తులు అందరూ కలిసి చనిపోయిన గేదెతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దానిని ఉంచి ధర్నా చేశారు. ఇంకా ఎన్ని జీవులు బలయితే ఎంతమంది బలయితే కంపెనీలపై చర్య తీసుకుంటారో చెప్పాలని నిర్మొహమాటంగా వాదించారు. కొందరు నాయకులు కంపెనీల ఇచ్చే మామూళ్ల కోసం తమ గ్రామాన్ని బలి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామలింగ పెల్లి గ్రామంలో సుమారుగా మూడ అతి పెద్ద కెమికల్స్ డివిఆర్ కెమికల్స్ వంటి కెమికల్ కంపెనీలు రామలింగంపల్లి గ్రామ శివారు చుట్టూ ఉన్నాయి. అప్పట్లో గ్రామ రాజకీయ నాయకులు కంపెనీలకు పర్మిషన్ ఇచ్చారు. కంపెనీలు వస్తే తమ గ్రామం బాగుపడుతుందని ఉద్దేశంతో కొందరు ఎంతో కొంత లబ్ది చెందుతామని మరి కొందరు కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. కానీ ఆ కంపెనీల వల్ల విషయవాయువులు విషజలాలు త్రాగి గ్రామం పాడవుతుందని ఆలోచించలేదు. మొక్కగా ఉన్నప్పుడే కంపెనీలపై చర్య తీసుకొని ప్రజాప్రతినిధులు నేడు మర్రివృక్షంగా ఎదిగిన కంపెనీలపై ఎలా చర్యలు తీసుకుంటారిన గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులపై గ్రామస్తులే తిరగపడుతున్న వారు మాత్రం ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. జిల్లా అధికారులు కాకుండా రాష్ట్ర పిసిబి అధికారులు రామలింగంపల్లి వైపు దృష్టి సారించి ప్రాథమికంగా శాంపిలను సేకరించి తప్పు చేస్తున్న కెమికల్ కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకొని పీడీ యాక్టులు పెట్టి కంపెనీలు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. చనిపోయిన గేదె సుమారుగా రూ.1,50,000 వరకు ఉంటుందని తమ జీవనోపాధి ఈ గేదెనని, ఇది కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోయామని, మమ్ములను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గేదె యజమానులు డిమాండ్ చేశారు. ఏది ఏమైనప్పటికీ విష జలాలతో విషవాయువులతో కమ్ముకుపోయిన రామలింగంపల్లి గ్రామాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి అత్యవసర సేవ కింద గ్రామాన్ని అణు అణువు పరిశీలించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# ఉపాధి హామీ కూలీల నిధులు వెంటనే విడుదల చేయాలి



బిక్షపతి, చిక్కిల నాగులు, జూకంటి విజయలక్ష్మి, చెక్కిళ్ల గౌరమ్మ, మిట్ట లలితమ్మ, అంజమ్మ, చిక్కిళ్ళ రాణి, కేతావత్తు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరు ప్రభాతవార్త:**

గత మూడు నెలల నుండి ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పౌల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పని ప్రదేశంలో మంచినీరు టెంట్ ఫస్ట్ టైం మెడికల్ కిట్టు, గడ్డపారలకు మన పెట్టుకున్న డబ్బులు ఇవ్వలేని పరిస్థితి గుంటలతోవాలని చేస్తున్న సందర్భంలో గడ్డపార మనకు ధరలు పెరిగిన, ఎలాంటి సౌకర్యాలు ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి సౌకర్యాలు ఇచ్చే ఉపాధి డబ్బులు కూడా అకౌంట్‌లో పడటం లేదు. పడిన వారికి బర్తడే ఉన్నది. పడని వారికి అసలే పడతలు వెంటనే అధికారులు దీని డబ్బులు వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం రాష్ట్ర యంత్రాంగం వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీ నారాయణ, కేతవాతు లక్ష్మి, బండ శ్రీనివాసు, మిట్ట

# మాజీ ఎంపీపీకి ఘనంగా నివాళులర్పించిన నేతలు

**గుండాల ప్రభాతవార్త:**

తాజా మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి(27) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఎంపీపీ స్వగ్రామమైన మరిపడిగ గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ టెస్ట్ ఆఫ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటీసీలు ధ్యాపకృష్ణారెడ్డి, చీర శ్రీశైలం, అశోక్, నూనెముంతల వెంకటేశ్వర్లు, రావుల హరిత దేవి, సంగి వేనుగోపాల్, కోల్కొండ యాదగిరి తదితరులు ఎంపీపీ తాండ్ర అమరావతి మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అమరావతి అంత్యక్రియలో భారీ సంఖ్యలో



వివిధ మండలాల నుండి తరలివచ్చిన నేతలు పాల్గొని కన్నీటీ వీడ్కోలు పలికారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల తుర్కపల్లి మండల అధ్యక్షుడు పల్లెపాటి బాల నరసింహ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, 15వ జీవో రద్దు చేయాలని, పిడబ్ల్యూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కారోబర్లకు స్పెషల్ స్టేటస్ కేటాయించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపు, గ్రామపంచాయతీ ఉద్యోగుల జీతాలు ట్రెజరీ నుండి నేరుగా ఇవ్వాలని, ప్రమాద బీమా, గుర్తింపు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాల పెంపు లాంటి డిమాండ్లపై వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ప్రచార కార్యదర్శి శేఖర్, సహాయ కార్యదర్శి మల్లేష్, కోశాధికారి



కృష్ణ, కార్యవర్గ సభ్యులు గణేష్, శంకర్, పద్మ, బుజ్జి, ఆనందం, సక్రో, సుశీల, కర్ణాకర్, లక్ష్మీ, పుష్ప, రాజేశ్వరి, సత్తమ్మ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గౌడ లక్ష్మణ్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటకు చెందిన ఎలగందుల బుచ్చిరాములు ఇటీవల మరణించడంతో శనివారం అతని కుటుంబానికి గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష, సున్నం బట్టి రాజు, పూస రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, కోయ బాలరాజు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్, గౌటే హరీష్ తదితరులు పాల్గొన్నారు. బుచ్చిరాముల కుటుంబం ఈ సందర్భంగా గౌటే లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# మృతుని కుటుంబానికి రేగు సిద్ధులు సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని ఎలగందుల బుచ్చి రాములు ఇటీవల మరణించాగా శనివారం ఆ కుటుంబానికి రేగు సిద్ధులు 50 కిలోల బియ్యాన్ని అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, కాసోజు సంపత్, కోయ బాలు, వనం నందు, బిర్రు సురేష్, ఎక్కలదేవి శ్రీహరి, నేమిల ఉపేందర్, స్వర్గం బాలకిషన్, గోపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-మైనర్లు నడిపిన వారిపై తల్లిదండ్రులకు శిక్ష విధించాలి**

**ఆలేరు ప్రభాతవార్త:**



మైనర్లు వాహనాలు నడపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వెళ్లినపట్టికి పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎలాంటి సిని కెమెరాలు పని చేయకపోవడంతో ట్రాఫిక్ నిబంధనలు అమలు కావడం లేదు. ఎలాంటి పర్యవేక్షణ జా తీయ రహదారిపై లేనందున వాహనదారులు ఇష్టారాజ్యంగా వెళ్లడం జరుగుతుంది. ఎదుట వారి ప్రాణాలతో వాహనదారులు చెలగాటం ఆడుపతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు నడిపే క్రమంలో ప్రతి ఒక్కరూ నిదానంగా వెళ్లకుండా నిర్లక్ష్యంగా దూసుకెళ్లడాన్ని ఖండించారు. పోలీసులు, ట్రాఫిక్ వారంతా నిరంతరం రహదారులపై పర్యవేక్షణ చేసి నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు, జైలు శిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు జైలు శిక్ష, జరిమానా విధించాలి.

# వర్షం కోసం మహిళల ప్రత్యేక పూజలు

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేట స్థానిక కృష్ణా రెడ్డి కాలనీలో వినాయకుని మండపం వద్ద మహిళలు వరుణ దేవవుడు కరుణించి వర్షం కురవాలని శనివారం బొడ్రాయికి నీళ్లు పోయడం, పసుపు కుంకుమలతో అభిషేకించడం, అందరూ వరుణ్ దేవుని వేడుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం వాన దేవుని పాటలతో బతుకమ్మ ఆడడం, వర్షాలు కురిపించి తమ పంటలు ఎండిపోకుండా చూడాలని వరుణ్ దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు వట్టిపల్లి కనకమ్మా, ఇజమ్మా, కుళ్ళ బుచ్చమ్మ, వట్టిపల్లి భాగ్య, పల్లె యాదలక్ష్మీ, లలిత, వస్పరి స్వరూప, పల్లె మమతా, లావణ్య, బండు భాగ్య, బీదని అండమ్మా, వస్పరి అంజమ్మ, సిద్ధమ్మ, వట్టిపల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

పట్టణ కేంద్రంలోని జీనియస్ హై స్కూల్‌లో ఆదివారం తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నామని తైక్వాండో అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కోన్ రెడ్డి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు కొండ సైదులు శనివారం తెలిపారు. 11 ఏళ్ల నుండి 14 ఏళ్లలోపు బాలబాలికలకు ఎంపికలు జరుగుతాయని, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 19 నుండి 21 వరకు మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలను పరిష్కరించాలి

## - సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ డివిజన్ కన్వీనర్ పల్లయ్య

నేరేడుచర్ల జూలై 13 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆస ్పత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ డివిజన్ కన్వీనర్ పల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఉత్తమ్ పద్మావతినగర్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో గత కాలంగా సరిపోను సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుత సీజన్‌లో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాల కేసులు అధికంగా నమోదు అవుతున్న నేపథ్యంలో సిబ్బందిని పెంచి సంబంధిత మందులను ఆస్పత్రిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని



ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తెమ్మ, మాలాంబి, పావని, లక్ష్మి, రమణ, చెన్నమ్మ, ఫాతిమా, జాన్సి, రంగయ్య, లక్ష్మయ్య, జాని, బేగం, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న ఇద్దరు జడ్జిలు

మేళ్లచెరువు జూలై 13 ప్రభాతవార్త

స్థానికశ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులి ంగేశ్వరస ్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును శనివారం కోదాడ కోర్టు జూనియర్‌సివిల్ జడ్జి భవ్యశ్రీ కుటుంబ సమేతంగా, మహేశ్వరం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఇద్దరు జడ్జిల కుటుంబాలకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి గోత్రనామాలతో అభిషేకములు, విశేష అర్చనలు, పూజలు నిర్వహించారు. శ్రీస్వయంభు శివలింగం విశిష్టతను, ఆలయ చరిత్రను వివరించారు. వేద మంత్రములతో ఆశీర్వదించి సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఐ పరమేష్, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,



శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, నర్సింహారెడ్డితో పాటు పలువురు ధర్మకర్తలు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరికి జావీద్ చేస్తున్న సేవలు బేష్

## -కోదండ రామ్

వలిగొండ ప్రభాతవార్త:



పుట్టిన ఊరి మీద మమకారంతో ఊరికి జావీద్ బాబు జమాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు బేష్ అని కోదండ రామ్ అన్నారు. శనివారం మండలంలోని దుప్పల్లి గ్రామంలో బాబు జమాల్ ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన అంబులెన్స్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ.. ఉన్న దాంట్లో తమ ఊరికి సేవ చేయాలన్న తపన ఉదహార గుణమని అన్నారు. గ్రామంలో రోడ్డు మరమత్తులు, వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడం వంటి సేవలతో పాటు భవిష్యత్‌లో ఉచిత వైద్యశిబిరాలు, న్యాయ సలహాలు గ్రామస్తులకు కల్పించి అవగాహన కల్పించాలని సూచించారు. నా వంతు సహాయంగా ప్రభుత్వం సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యలతో వ్యక్తి సూసైడ్

శాలిగౌరారం ప్రభాతవార్త:

మాదారం కలాన్ గ్రామానికి చెందిన జెరిపోతుల పుల్లయ్య(70) గత కొంత కాలం నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 8న ఇంట్లో ఎవరులేని సమయంలో వారి ఇంటిలోనే గల పురుగుల మందు తీసుకొని తాగాడు. కుటుంబ సభ్యులు విషయం తెలుసుకొని చికిత్స నిమిత్తం నల్లగొండలోని గొల్లగూడ గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించగా అక్క చికిత్స పొందుతూ శనివారం మరణించాడు. మృతుని కుమారుడు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు స్వాతి చికెన్ సెంటర్ కేదారి బియ్యం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామంలో ఇటీవల మరణించిన ఎలగందుల బుచ్చి రాములు కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, నాని, అవినాష్, మహేష్, రామాంజి, బాలకిషన్, వెంకటేష్, నందు, యాదగిరి, గోపి, ప్రశాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వరిమడ్ల సత్తయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కిలోల బియ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, తిరుమలేష్, రమేష్ గౌడ్, అంజయ్య, వేణు, చందు, కనకరాజు, కనకయ్య, కనకేష్, సురేష్, అవినాష్, ప్రశాంత్, నాని, మహేష్, పరుశరాములు, రామాంజి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జ్ ఇంజను సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల

రాజాపేట ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఈఎఫ్ ఇన్చార్జిగా ఎన్నికైన ఇంజ మహేష్ మాదిగను శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్, కాంగ్రెస్ నాయకులు, గొల్లపల్లి రాంరెడ్డి, కోయ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్ నగర్ వార్త

# ఘనంగా కామ్రేడ్ మొగిలిచర్ల రంగయ్య వర్ధంతి

నేరేడుచర్ల జూలై 13 ప్రభాతవార్త



సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దివంగత కామ్రేడ్ మొగిలిచర్ల రంగయ్య 12వ వర్ధంతిని శనివారం నేరేడుచర్ల అరిబండి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. నేరేడుచర్ల కేంద్రంలో ట్రాక్టర్ మెకానిక్‌గా తన జీవితాన్ని ప్రారంభించిన కామ్రేడ్ రంగయ్య నేరేడుచర్ల కేంద్రంలో సిపిఎం ప్రజా సంఘాల బలోపేతం కొరకు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కుంకు తిరపతయ్య, ఆనగంటి మీనయ్య, నీలా రామ్మూర్తి, ఎడ్ల సైదులు, సట్టు శ్రీను, ఎస్‌కె. బనిగి, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల పంట వల్ల రైతులకు అదనపు ఆదాయం

మేళ్లచెరువు జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని వెంకటరామాపురంలో శనివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా తమ తమవ్యవసాయ భూముల్లో అనేక రకాల పంటలు పండిస్తున్నా రని వాటికి తోడు అవకాశం ఉన్న రైతులంతా వివిధ రకాల కూరగాయలను కూడా పండించేందుకు శ్రద్ధచూపాలని, తక్కువ సమయంలో ఎక్కువ కూరగాయలు పండించవచ్చని దీనిద్వారా రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. వివిధ రకాలకూరగాయల సాగు గురించి, పండ్ల తోటల పెంపకం గురించి, వరి, పత్తి, మిర్చి పైర్లు, పంటల గురించి తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి సాధించుట గురించి అనేక సలహాలు, సూచనలను సుదీర్ఘంగా వివరించారు. రైతులకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటామని, ఎప్పటికపుడు వ్యవసాయశాఖ సలహాలను, సూచనలు పాటిస్తూ అధిక పంట దిగుబడులు పొందాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# వ్యాధులను అరికట్టేందుకు దోమలను నివారించాలి

మేళ్లచెరువు జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని ఎర్రగట్టుతండాలో శనివారం జరిగిన సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ డెంగ్యు, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, అతిసార ఇంకా పలు రకాల సీజనల్ వా ్యధులను అరికట్టేందుకు దోమలను పూర్తిస్థాయిలో నివారించాలని అన్నారు. గ్రామ పురవీధుల్లో, మురికి కాలువల్లో,ఇంటి ఆవరణలో, పశువుల కొష్టాల్లో మురికి నీరు తొలగించడం, పరిశుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు. త్రాగునీరు కలుషితం లేకుండా స్వచ్ఛమైన మంచినీటిని తాగాలని కలుషితమైన నీటి ద్వారా అనేక వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. ప్రజలంతా ప్రభుత్వ వైద్యశాఖ అందిస్తున్న ఉచిత వైద్యమును, ఉచిత మందులను ఉపయోగించుకోవాలన్నారు. గ్రామంలో జరుగుతున్న శానిటేషన్, క్లోరినేషన్, ప్లాంటేషన్ పలు కార్య క్రమాల్లో పాల్గొని గ్రామ పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గర్భిణీలు ప్రభుత్వ అసుపత్రిలో ప్రసవం చేయించుకోవాలి

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్

*తిరుమలగిరి సాగర్, జూలై 13, ప్రభాతవార్త:*

గర్భిణీలు ప్రభుత్వ అసుపత్రిలో ప్రసవం చేయించుకోవాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండలం నాయకునితండాలో హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు ప్రైవేటు అసుపత్రికి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అదే ప్రభుత్వ అసుపత్రిలో ప్రసవం చేయించుకుంటే అన్ని విధాలుగా మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత గురించి అవగాహన కల్పించారు. డ్రై డే ఫ్రైడే



అంటే ఇళ్లలో నీళ్ల గబ్బులు, తొట్టెలు, రొమ్ములు వారానికి ఒక్కసారి శుభ్రంగా కడిగి నీళ్లను పారబోయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రతన్‌స్టెఫి, ఏఎన్ఎం సీహెచ్ ప్రమీల, అశా వర్కర్ విజయ, గర్భిణీలు, బాలింతలు తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

*శాలిగౌరారం, జూలై 13, ప్రభాతవార్త :*

శాలిగౌరారం మండల భైరవునిబండ గ్రామానికి చెందిన వేముల పద్మకు రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంజూరు చేసిన రూ.60వేల చెక్కును శనివారం మండల కేంద్రంలోని భైరవుని బండ గ్రామ మాజీ సర్పంచ్ దండ రేణుకఅశోక్‌రెడ్డి, తక్కెళ్లపాడు మాజీ సర్పంచ్ గోదాల నరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, వేముల గోపినాథ్,



చామల జైపాల్‌రెడ్డి, శాలిగౌరారం మాజీ ఎంపీటీసీ జోగు సైదమ్మ – శ్రీనివాస్, గోదల వెంకట్‌రెడ్డి, తిరుమల రాయినిగూడెం మాజీ సర్పంచ్ వీరయ్య, పడాల వెంకన్న, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిభిరం

*మోత్కూరు, ప్రభాతవార్త :*




మోత్కూరు పురపాలక కార్యాలయం వద్ద శనివారం పీ.హెచ్.సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. హేమంత్‌కుమార్, పీహెచ్ఎన్ లక్ష్మీ. సీహెచ్‌వో దేవకి, సూపర్‌వైజర్‌లు కృష్ణ, సమీవుల్లా, ఊర్మిల, ఏఎన్ఎం రాములమ్మ, ఆశలు పాల్గొన్నారు.

# నేతన్న ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

*మోత్కూరు, ప్రభాతవార్త :*

పనులు లేక అప్పులపాలై పూటగడవక నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న ఏలే శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు శనివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని, పనులు లేక, పూట గడవక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కార్మికులకు పని కల్పించడంతో పాటు, చేనేత సంక్షేమానికి తక్షణ చర్యలు చేపట్టాలని, ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు గుర్రం నర్సింహా, కోడి బాల నర్సయ్య ఉన్నారు.



# రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు

*నాగారం 13 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పసునూరు గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పసునూరు గ్రామం నుండి రేషన్ బియ్యం తీసుకెళ్తున్నారని గ్రామస్తుల సమాచారం మేరకు వెళ్లి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటరాములు, కానిస్టేబుళ్లు ఎల్లయ్య, శేఖర్, హోంగార్డు వీరన్న తదితరులు ఉన్నారు.

# నేడు క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

*నాగారం 13 ప్రభాతవార్త*

నేడు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ జన్మదిన వేడుకలను తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటభిక్షం, పసుపులేటి వెంకటరెడ్డి, జాజుల వీరయ్య, ఇంద్రసేనారెడ్డి, ఎలమకంటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో నారీశక్తి మహిళల సామూహిక పారాయణం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్ర నామా ర్చనలు పలు



అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల పద్మ, పెంట రజిత భాయి, ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, అనిత, ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి, నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.

# తుంగతుర్తి వార్త

**తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం**

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకల పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

*తిరుమలగిరి,జూలై13,ప్రభాతవార్త :*



నేడు మార్కెట్ యార్డులో జరిగే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేలు జన్మదిన వేడుక కార్యక్రమం పనులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు వై.నరేష్ శనివారం పరిశీలించారు. జన్మదిన వేడుకకు హాజరయ్యే కాంగ్రెస్ నాయకులకు కూర్చోవడానికి స్టేజీ, కార్యకర్తలు కూర్చోవడానికి ముందు భాగం కుర్చీలు కార్యక్రమాలను దగ్గరుండి చేపించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ .. ఎమ్మెల్యేమందుల సామేలు జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరు లక్ష్మయ్య, రాములు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు హాజరుకండి

*తిరుమలగిరి,జూలై13,ప్రభాతవార్త :*

నేడు మార్కెట్ యాడ్‌లో జరిగే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేలు జన్మదిన వేడుకలకు కాం గెస్ పార్టీ శ్రేణులంతా హాజరు కా వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సుంకర జనార్ధన్ కోరారు. శనివారం మార్కెట్ జన్మదిన వేడుక కార్యక్రమాలను పరిశీలించిన అనం తరం ఆయన మాట్లాడుతూ .. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలనే దేవుళ్ళుగా భావిస్తునన ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతూ లింకు రోడ్లు,



సీసీ రోడ్లు, గ్రామీణ రోడ్లతో గ్రామాలను అబివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేను ఆశీర్వదించడానికి, పురపాలక సంఘాలను తీర్చిదిద్దుతున్న పుర ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# ఎమ్మెల్యే జన్మదిన పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి,జూలై13,ప్రభాతవార్త :*

నేడు జరిగే తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామ్యేలు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే జన్మదిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు వై.నరేష్ మాట్లాడుతూ .. తిరుమలగిరి మార్కెట్ యార్డ్‌లో నేడు 11 గంటలకు జరిగే ఎమ్మెల్యే జన్మదిన వేడుక కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు, మహిళలు, విద్యార్థులు, యువకులు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, శాగంటి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, కందుకూరి లక్ష్మయ్య, గిలకత్తుల రాము, తిరుమని యాదగిరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు



# ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకుందాం

### వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, జూలై 13, (ప్రభాతవార్త) :*

రాబోయే పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు సూచించారు. ఈ నెలలో మొహర్రం, తొలి ఏకాదశి పండగలు సమీపిస్తున్న వేళ సెంట్రల్ జోన్ పరిధిలోని శాంతి పరిరక్షణ కమిటీలతో వరంగల్ పోలీస్ కమీషనర్ ఆధ్వ ర్యంలో శనివారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమా వేశాన్ని ఏర్పాటు చేసారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ శాంతి పరిరక్షణ కమిటి సమావేశంలో వరంగల్ పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముం దుగా పండుగల వేళ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు వివిధ మత పెద్దలు అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చరిత్ర వున్న మన ఓరుగల్లు నగరంలో ప్రజలందరు పండుగలను సోదరభావంతో కల్సి జరుపుకోవడం ఇక్కడి ప్రజల ప్రత్యేకతని, ముఖ్యంగా పండగల సమయంలో ప్రతి ఒక్కరు ఇతర మతాలను గౌరవిస్తూ పండు గలను జరుపుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఇదే సమా



వేశంలో గంజాయిపై పోలీస్ కమీషనర్ ప్రస్తావిస్తూ మతాలు ఏవైనా ముందుగా తమ పిల్లలను గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలని, ప్రధానంగా తమ పిల్లల కార్యకలాపాలతో, వ్యవ హారశైలిపై పెద్దలు గమనించాలని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నిర్మూలనకు అన్ని మతాల వారు తమ వంతు సహ కారాన్ని అందించాలని పోలీస్ కమీషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, ఏసిపిలు దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, తిరుమల్‌తోపాటు ఇన్స్‌పెక్టర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

# రైతులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

### టిజి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

*పోచమ్మ మైదాన్, జూలై 13, (ప్రభాతవార్త)*

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్‌లో శనివారం తెల్లవారు జామున రైతులపై కొందరు దళారులు దాడి చేశారు. దాడికి పాల్పడిన గుమ్ముస్తాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతన్న అని భావించే భారత దేశంలో ఎండనక, వాననక కష్టపడి పంటలు పండించి ప్రజలకు అన్నం పెడుతున్న రైతులపై అమానుషంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులు నిత్యం లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌కు రోజువారీగా వస్తున్నట్టుగానే కూరగాయలు అమ్ముకోడానికి శనివారం తెల్లవారు జామున 3 గంటలకు మార్కెట్‌కు కూరగాయలు తీసుకుని రాగా షాప్ నెంబర్ 98లో పనిచేస్తున్న గుమ్మస్తాలు సునీల్, రంజిత్, వినోద్ వీరితో మరికొందరు వెంకటేశ్వరరావు, అనంతరం, గీసుకొండ మండలం, సిరుల రవీందర్ వంజరపల్లి గ్రామం రైతులైన వీరిపై విచక్షణ రహితంగా దాడి చేశారు. రైతులు పండించిన పంటలను ఎక్కడైనా స్వేచ్ఛగా అమ్ముకునే విధంగా ఉండాలని ప్రభుత్వాలు చెపుతుంటే మరోపక్కన రైతులనుఅమ్ముకోకుండా భయాందోళనకు గురి చేస్తూ పంటను



తక్కువ ధరకు అమ్ముకునే విధంగా మార్కెట్‌లో కొందరు దళారులతో పాటు పెట్టుబడిదారులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులపై దాడి చేసిన వ్యక్తులపై పిడి యాక్టు పెట్టి ఏ రైతులపై దాడి చేయకుండా ప్రభుత్వం స్పందించాలన్నారు. రైతులు పంటను స్వేచ్ఛగా అమ్ముకునే విధంగా లక్ష్మీపురం మార్కెట్‌లో సదుపాయాలు కల్పించాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ ఘటనపై ఇంతేజర్గంజ్‌పోలీసు స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు న్యాయం చేయకపోతే పెద్దఎత్తున రైతాంగాన్ని కదిలించి రైతులకు న్యాయం జరిగే విధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఓదెల రాజయ్య, బాధ్యులు సిరుల రవీందర్, సయింపు వెంకటేశ్వర్‌రావు, రాంబాబు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఏఐ సమ్మిట్ లోగోను ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు

*కాటారం, జూలై 13, (ప్రభాతవార్త)*



గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్-2024 లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. సెప్టెంబర్ 5నుండి 6వరకు ప్రతిష్టాత్మకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్లోబల్ సమ్మిట్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈయొక్క సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐ నిపు ణులు, కంపెనీలు, ఐటి నిపుణుల సంఘమానికి సాక్షిగా నిలు స్తుందన్నారు. హైదరా బాద్‌ను గ్లోబల్ ఏఐ క్యాపిటల్‌గా స్థాపించాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉందని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు

## కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం ప్రారంభం

### విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి,మంత్రి సీతక్క

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*



శనివారం కన్నాయిగూడెం మండలంలో రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి సీతక్క మండలంలో పర్య టించారు.అలాగే మూడుకోట్ల రుపాయలతో ముప్పనపల్లి గ్రామంలో నిర్మిం చినా కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏజెన్సి మండలాల విద్యార్థులు కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం వినియోగించుకోవాలని అన్నారు.విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర,అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల శ్రీజ,మండల అధికారులు, ప్రజలు,కాగ్రెస్‌పార్టి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## వరంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఛిద్రమైన హోంగార్డు శరీరం

*వరంగల్ క్రైమ్, జూలై 13, (ప్రభాత వార్త) :*

వరంగల్ జిల్లాలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఓ హోం గార్డు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారి మామునూరు నాలుగవ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు వడ్డేపల్లి సుధాకర్ విధి నిర్వహణలో భాగంగా శనివారం తన విధులకు హాజరయ్యేందుకు వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హోంగార్డు శరీరం గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైంది. విషయం తెలుసుకున్న మామునూరు పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# కేయూ బాలికల యూనివర్సిటీ హాస్టల్లో కుప్పకూలిన స్లాబ్

### ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రమాదం

*హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 13, (ప్రభాతవార్త):*



శుక్రవారం రాత్రి హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ పోతన గర్ల్స్ హాస్టల్‌లో స్లాబ్ కుప్పకూలిన ఘటన చోటు చేసుకుంది. ఆసమయంలో హాస్టల్ గదిలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇటీవల ఫ్యాను ఊడి మీద పడి తల పగిలిన ఘటన మరువక ముందే మరో ఘటన చోటు చేసుకోవడం విద్యార్థుల్లో భయం చోటు చేసుకుంటుంది. గతంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అధి కారులు హడావిడి చేశారు కానీ హాస్టల్ లో ఉన్న వారిని చేంజ్ చేసే ప్రయత్నం అయితే ఎవరు చేయలేదు. తరుచు ప్రమాదాలు జరుగుతున్న కాకతీయ యూనివర్సిటీలో ఎవరు పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురాతన భవనాలలో హాస్టల్స్ నిర్వహిస్తున్న పరిస్థితి ఎప్పుడు తప్పుతుందో అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ భవనం పెచ్చులు ఊడిపడతాయా ఎవరిపై ఫ్యాన్లు ఊడి పడతాయా అన్న భయంతో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ హాస్టల్లో గడుపుతున్న పరిస్థితి.ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు స్పందించి కొత్త భవనాలు నిర్మించి విద్యార్థులకు అన్ని వసతులు ఉన్న భవనాలలోకి హాస్టల్స్ మార్చాలని విద్యార్థులు వేడుకుంటున్న పరిస్థితి కాకతీయ యూనివర్సిటీలో నెలకొంది. కార్పోరేషన్ అధికారులు వర్షాకాలం నేపథ్యంలో పురాతన భవనాలు కూలి ప్రాణ నష్టం జరగకూడదనే ఉద్దేశంతో గత కొన్ని రోజుల క్రితం వాటి జాబితా సిద్ధం చేసి అన్నప్పటికీ నగరంలోని కాలనీలలో ఉన్న భవనాలను చూస్తారే తప్ప ప్రభుత్వ హాస్టల్ల వైపు కన్నెత్తి చూడడం లేదు.

**కేయూ రిజిస్ట్రార్‌ను ఘెరవ్ చేసిన విద్యార్థులు :**

శుక్రవారం రాత్రి స్లాబ్ కూలి బాలికల హాస్టల్ గదిని పరిశీలించడానికి వచ్చిన రిజిస్ట్రార్ మల్లారెడ్డిని కేయూ విద్యార్థులు మరియు వివిధ విద్యార్థి సంఘాలు ఘెరావ్ చేశాయి. ఎన్ని రోజులు ఇలా భయపడకుండా హాస్టల్లో ఉండాలని ఇప్పటికైనా పురాతన హాస్టల్ భవనాన్ని కూల్చివేసి నూతన భవన నిర్మించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా చైతన్య విద్యా సంస్థల చైర్మన్ వర్ధంతి

### నివాళ్లర్పించిన చైర్మన్, ప్రిన్సిపాల్

*పోచమ్మ మైదాన్, జూలై 13, (ప్రభాతవార్త)*

వరంగల్ నగరం కాశీబుగ్గలోని శ్రీచైతన్య పాఠశాలలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్, ఫౌండర్ బి.ఎస్.రావు మొదటి వర్ధంతిని శనివారం నిర్వ హించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ఆధ్వర్యంలో ఫౌండర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాల విద్యా ర్థులచే చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్య క్రమాలకు ముఖ్య అతిథులుగా చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీన్ యుగంధర్, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆవిర్భావ లక్ష్యం, సాధించిన విజయాలను బిఎస్.రావు జీవిత విశేషాలను ఆయన స్ఫూర్తిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, ఇంఛార్జి జనార్ధన్, అవినాష్, కాదిర్, సుమన్, అంజయ్య, రాజు, లక్ష్మి ప్రసన్న, శివాని, విద్యార్థులకు పాల్గొన్నారు.



# సమస్యల వలయంలో సర్కారు బడులు

**టీచర్ పోస్టుల ఖాళీలు, శిథిలావస్థలో క్లాస్ రూమ్**

**ఈ ఏడాది స్టూడెంట్లకు తప్పని తిప్పలు**

**జిల్లాలో 938 అమ్మ ఆదర్శ పాఠశాలలు ఎంపిక**



ఉపాధ్యాయులు క్లీనింగ్ చేసుకుంటున్నారు.

నల్లగొండ అర్బన్, ప్రభాత వార్త : నల్లగొండ జిల్లాలోని సర్కార్ బడులలో సమస్యలు ఉన్నాయి. స్కూల్స్ రీ ఓపెన్ చేసి నెల పూర్తి అవుతుండగా బడుల్లో సమస్యలు మాత్రం తీరలేదు. టీచర్ పోస్టుల ఖాళీలతో పాటు, శిథిలావస్థకు చేరిన క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ లాంటి ఇతర వసతులు సరిగ్గా లేవు. దీంతో స్టూడెంట్స్ ఎప్పటి లాగే ఈ సారీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. జిల్లాలో 1483 గవర్నమెంట్ స్కూల్స్ ఉండగా వీటిలో 1.50 వేలకు పైగా మంది స్టూడెంట్స్ చదువుతున్నారు. ఈ స్కూళ్లకు మొత్తం 5300 టీచర్ పోస్టులు శాంక్షన్ అయ్యాయి. కానీ, 4,750 మంది టీచర్లు మాత్రమే ఉన్నారు. ఇంకా సుమారు 550 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో ఎక్కువగా ఎస్టీటీలు ఖాళీగా ఉండటంతో ప్రైమరీ స్టూడెంట్స్ కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. హైస్కూల్లో సబ్జెక్ట్ టీచర్లు లేకపోవటంతో బోధనపై ప్రభావం పడుతోంది. దేవరకొండ, నాగార్జునసాగర్, మునుగోడు. నియోజకవర్గాల్లో టీచర్ పోస్టులు ఎక్కువ ఖాళీగా ఉన్నాయి. వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గాల్లో టీచర్లు అంతంత మాత్రమే ఉన్నారు. ఇక్కడి నుంచే టీచర్లు పలువురు డిప్యూటేషన్లపై ఇతర ప్రాంతాలకు వెళ్లారు ఇటీవల కాలంలో ఉపాధ్యాయుల 3.314 బదిలీలు, పదోన్నతులు విజయవంతంగా పూర్తయ్యాయి. బదిలీలు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో విధుల్లో నుంచి ఇంకా రిలీవ్ కాలేదు. చాలా స్కూల్స్ లో అటెండర్ పోస్టులు కూడా లేవు. దీంతో క్లాస్ రూమ్స్ క్లీనింగ్ కు కష్టమవుతోంది. తాత్కాలికంగా వర్కర్స్ ను ఏర్పాటు చేసుకోవాల్సి వస్తోంది. కొన్ని చోట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు క్లీనింగ్ చేసుకుంటున్నారు.

**కనీస సౌకర్యాలు కరువు :**

తరగతి గదుల్లో రిపేర్లు ఎక్కడికక్కడే ఉన్నాయి. జిల్లాలో సుమారు 300పైగా క్లాస్ రూమ్స్ శిథిలావస్థకు చేరినట్లు గుర్తించారు. వర్షాకాలంలో పై కప్పుల లీకేజీలు, గోడలు పగుళ్లు చూపటం, నేల పగిలిపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. వీటికి రిపేర్లు చేయకుండా అలాగే వదిలేశారు. చాలా బడుల్లో నీటి సౌకర్యం లేక విద్యార్థులు టాయిలెట్స్ ను వాడటం లేదు. బాత్ రూమ్ లు సరిగ్గా లేక అమ్మాయిలు ఇబ్బందులు పడుతున్నారు.

**జిల్లాలో 938 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు..**

పాఠశాల విద్యాలో మరింత ప్రగతిని సాధించడానికి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు - మన బడి - మనబస్తి మనబడి మొదటి విడత కార్యక్రమంలో ఎంపిక కాబడిన 938 పాఠశాలలు జిల్లాలో గుర్తించారు. జిల్లాలో 1195 అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటుచేసి ఆట్టి పాఠశాల అకౌంట్ల పేరిట రూ. 40.83 కోట్ల బడ్జెట్ అంచనాతో పనులు ప్రారంభించబడినది.

**అంతంత మాత్రమే మన ఊరు మనబడి**

మన ఊరు మనబడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో వసతులు మెరుగు పరుస్తామని చెప్పినప్పటికి క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదు. మన ఊరు మన బడిద్వారా మౌలిక వసతులు కల్పించటం కోసం, క్లాస్ రూమ్స్ నిర్మాణంకోసం జిల్లాలో 517 స్కూళ్లను ఎంపిక చేశారు. వీటి కోసం రూ. 175.39 కోట్ల ఖర్చును అంచనా విలువలతో 2532 పనులను రూపొందించారు. వీటిలో 1950 పనులకు సాంకేతికంగా అనుమతి పాఠశాలల అకౌంట్లో 51.61 కోట్ల సొమ్మును జమ చేశారు. ఇప్పటి వరకు 39.47 కోట్ల సొమ్ము ఖర్చు అయింది. జిల్లాలో 58 పాఠశాలలు పనులు పూర్తి చేసి నేటికి 52 పాఠశాలలు ప్రారంభించబడినవి. ఆ పాఠశాలల్లో పనులు మొదలుపెట్టినా, సగం కూడా కంప్లీట్ కాలేదు. చాలా చోట్ల క్లాస్ రూమ్స్ స్లాబ్ వేసి వదిలేశారు. గోడల నిర్మాణం, టైల్స్ వర్క్స్ జరగలదు. క్లాస్ రూమ్స్ శిథిలావస్థకు చేరిన చోట స్టూడెంట్స్ వర్షాకాలంలో బిక్కు బిక్కు మంటు కూర్చోవాల్సి ఉంది. మిడ్ డే మీల్ బిల్లులను గత ప్రభుత్వం సకాలంలో చెల్లించలేదు. ఇప్పటికైనా అధికారులు, లీడర్లు దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి, అవసరమైన రిపేర్లు చేయాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

**స్కావెంజర్ల కొరత..**

జిల్లాలో మొత్తం 1483 ప్రభుత్వ పాఠశాలను ఉండగా వాటిలో 1000కి పైగా పాఠశాలలో తీవ్రమైన స్కావెంజర్ల కొరత ఉంది. పాఠశాలలో బాత్రూములను, పాఠశాలలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే స్కావెంజర్స్ లేకపోవడంతో చాలా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు శుభ్రం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్కావెంజర్ల కొరత లేకుండా చూసి ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరిచే దిశగా పనులు ప్రారంభించాలని పలువురు కోరుమన్నారు.



## ఆర్టీసీ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**-నష్టాల నుండి గట్టెక్కిస్తాం**

**-దసరాలోపు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 30 డీలక్స్ బస్సులు, 30 ఎక్స్‌ప్రెస్ బస్సులు**

**-నార్కెట్ పల్లి డిపో నుండి అన్ని ప్రాంతాలకు బస్సులు పునరుద్ధరిస్తాము**

**-నల్లగొండ నుండి తిరుపతి, హైదరాబాద్‌లకు ఏసీ బస్సులు**

**-ఆర్టీసీ కార్మికులకు 21 శాతం డిఏ ఇచ్చాం**

**-మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెల్లడి**

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ, జూలై 13:





నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నష్టాలలో నడుస్తున్న ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసేందుకు అన్ని రకాల పటిష్ట చర్యలు తీసు కుంటామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెల్లడించారు. శనివారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని బస్సు డిపోలో నల్లగొండ-హైదరాబాద్‌కు ఒక ఏసీ బస్సును, 4 డీలక్స్ బస్సులను, అలాగే పల్లె వెలుగు బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ సంస్థను, కార్మికులను సంరక్షించేందుకు నూతన ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నదన్నారు. నల్లగొండ జిల్లాకు వచ్చే దసరా నాటికి 30 డీలక్స్ బస్సులు, మరో 30 ఎక్స్‌ప్రెస్ బస్సులను మంజూరు చేస్తామని, అలాగే హైదరాబాద్, తిరుపతిలకు ఏసీ బస్సులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి అక్కడినుండి నల్లగొండ జిల్లాలో 7 బస్సు డిపోలు ఉన్నాయని 645 బస్సులు రెండు లక్షల 55000 కిలోమీటర్ల ప్రయాణించి, 3 లక్షల మంది ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లా పరిధిలోకి వచ్చే నార్కెట్‌పల్లి బస్సు డిపోకు పునర్వైభవాన్ని తీసుకువచ్చి, అక్కడి నుండి అన్ని ప్రాంతాలకు బస్సులను పురుద్ధరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంలో భాగంగా 21 శాతం డీఏని ఇచ్చామని, 280 కోట్ల బకాయిలలో 80 కోట్లు ఇది వరకే ఇవ్వడం జరిగిందని, రూ.200 కోట్లను ఈ నెలాఖరు నాటికి వారి వారి ఖాతాలలో జమ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్రము, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్టీసీ ఆర్ఎం రాజశేఖర్, డిప్యూటీ ఆర్ఎం శివ శంకర్, ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డిపై గాదరి కిషోర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం అమానుషం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఆగ్రహం**

తుంగతుర్తి, జూలై 13 ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడం, దుర్మార్గం, అమానుషమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 14 ఆదివారం రోజున తిరుమలగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి గ్రామం నుండి 30మందికి పైగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గడచిన 10 సంవత్సరాల్లో పూర్తిగా అవినీతిమయం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇసుక దందా, భూ కబ్జాలతో ప్రజలు కష్టాలు చవిచూసారని, దీంతో ఎన్నికల్లో గాదరి కిషోర్‌ను ప్రజలు బొంద పెట్టిన తన తీరు మారలేదని, కేవలం ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసి కేసీఆర్ మెప్పు పొందడం కోసమేనని ఎద్దేవా చేశారు. మున్ముందు అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, పట్టణశాఖ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, అన్నారం గ్రామ సర్పంచ్ మిట్టగడుపుల అనుక్, అన్నారం గ్రామశాఖ అధ్యక్షులు కుంచాల ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు కటకం సూరయ్య, బత్తుల జలంధర్, బొంకూరి రమేష్, బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, అబ్బుల్, బొంకూరి నాగయ్య, మందుల ప్రభాకర్, తంతాలపల్లి మనోజ్, గుగులోతు భాస్కర్ పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు వాడపల్లి చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్రా పవార్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్గొండ జూలై 13:



అంతర్ రాష్ట్ర సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా గంజా, మాదకద్రవ్యాలు, పిడి ఎస్ బియ్యం లాంటి అక్రమ రవాణా సరఫరా కాకుండా ప్రత్యేక నిఘా పెడుతూ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేయాలని, ఇరు రాష్ట్రాలకు ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తూ పటిష్ట నిఘా నిర్వహించాలని ఎస్పీ అధికారులకి, సిబ్బందికి సూచించారు. అనంతరం దామరచర్లలో ఏర్పాటు చేసిన యాదాద్రి పవర్ ప్రాజెక్టని పరిశీలించి ప్రాజెక్టులో జరుగుతున్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.